RNI No.: TELTEL2015/62825

# తెలంగాణ సేన

TELANGANA SENA TELUGU DAILY

తెలుగు దినపత్రిక

విలేకరులు కావలెను

తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో

తెలంగాణ సేన దినపత్రికలో పనిచేయుటకు

విలేకరులు కావలెను

జిల్లా రిపోర్టర్ లు, నియోజకవర్గ రిపోర్టర్ లు, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ లు కావలెను.

9959236324 9951247932

PUBLISHED FROM : HYDERABAD | సంపుటి : 10 సంచిక : 261 సోమవారం 21 - 04 - 2025 ఎడిటర్ : బొమ్మరబోయిన వెంకన్న ముదిరాజ్ అసోసియేట్ ఎడిటర్ : కే రాజేంద్ర ప్రసాద్ పేజీలు : 08 వెల : 2 రూ/-

## జపాన్‌లో రేవంత్‌రెడ్డి

# పర్యావరణ ప్రవచనం..

- కాలుష్యం భారీగా పెరిగి ఢిల్లీ నగరమే స్తంభించిపోయింది
- పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు మూసేసిన్రు
- హైదరాబాద్‌లో కాలుష్యాన్ని కూడా అలాగే వదిలేద్దామా?
- ఢిల్లీ నుంచి గుణపాఠం నేర్చుకోకపోతే ప్రకృతి క్షమిస్తుందా?
- జపాన్ తెలుగు సమాఖ్య ఆత్మీయ సమ్మేళనంలో రేవంత్‌రెడ్డి




వివరాలు 2లో..

హైదరాబాద్, : జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. పర్యటనలో అప్పుల వేటలో పలువురు పెద్దలతో సమావేశాలు నిర్వహించిన ఆయన శనివారం ఓ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు. జపాన్ తెలుగు సమాఖ్య 'తెలుగు వెలుగుల పండుగ సంబరాలు' పేరుతో నిర్వహించిన సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ ప్రకృతి మనల్ని క్షమిస్తదా? ఈ రోజు మీ టోక్యో నగరం పొల్యూషన్‌ఫ్రీ సిటీ. మన దగ్గర ఢిల్లీలో పొల్యూషన్‌తోటి పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు అన్నీ మూసేసిన్రు. అంతపెద్ద నగరాన్ని నిర్మించుకున్న తర్వాత కేవలం కాలుష్యం వల్ల ఢిల్లీ నగరమే స్తంభించే పరిస్థితుంటే మనం గుణపాఠం నేర్చుకోవాల్సిన అవసరం లేదా? హైదరాబాద్ నగరాన్ని కూడా మనం కాలుష్యమైన నగరంగా అట్లే వదిలేద్దామా? అని అన్నారు. రేవంత్‌రెడ్డి మాటలపై సోషల్ మీడియాలో విస్తృతమైన చర్చ జరుగుతున్నది.

### మీరే కొట్టి మీరే ఏడుస్తరా?

జపాన్ తెలుగు సమాఖ్య సమావేశంలో రేవంత్‌రెడ్డి ప్రసంగం వీడియో ఇప్పుడు సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నది. కొందరు నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. అత్త రెండు చేతులను విరగ్గొట్టిన కోడలు%ొ% అత్తకు నేను కాకపోతే ఇంకెవరు సేవ చేస్తరు..? నాకు బాధ్యత లేదా..! అన్నదట.. ఈ సామెత చెప్పినట్టే ఉంది.. సీఎం రేవంత్‌రెడ్డి తీరు అంటూ కొందరు వ్యాఖ్యానిస్తున్నారు. నవ్విపోదురుగాక నాకేంటి. అన్నట్టుగానే రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నారు అని మండిపడుతున్నారు. ఇదేమి ఇఛ్చంత్రముల్లా అని పేర్కొంటూ కొందరు నెటిజన్లు ముక్కున వేలేసుకుంటున్నారు.

> కంచ గచ్చిబౌలి అటవీ విధ్వంసం సంగతేంటని నిలదీసిన నెటిజన్లు
> జపాన్ పర్యటనకు వెళ్లిన తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అక్కడ వరుస సమావేశాలతో బిజీబిజీగా గడుపుతున్నారు. పర్యటనలో అప్పుల వేటలో పలువురు పెద్దలతో సమావేశాలు నిర్వహించిన ఆయన శనివారం ఓ ఆత్మీయ సమ్మేళనంలో పాల్గొన్నారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం

# చారిత్రక అవసరం : కేటీఆర్

- రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు..
- రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది.
- తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం
- తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని



హైదరాబాద్ : రాబోయే ఎన్నికల్లో మనం గెలవడం మన కోసం కాదు.. తెలంగాణ సమాజానికి మళ్లీ తిరిగి కేసీఆర్‌ను సీఎం చేసుకోవడం చారిత్రక అవసరం అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. రాష్ట్రానికి జరిగిన నష్టాన్ని పూడ్చుకోవాల్సిన బాధ్యత తెలంగాణ సమాజంపై ఉంది. కచ్చితంగా ఏప్రిల్ 27వ తేదీ నాడు.. వరంగల్‌కు తరలిరావాలి అని కేటీఆర్ పిలుపునిచ్చారు. తెలంగాణ భవన్‌లో రాజేంద్ర నగర్ ఇంచార్జ్ పటోళ్ల కార్తీక్ రెడ్డి అధ్యక్షతన బీఆర్ఎస్ పార్టీలో అత్తాపూర్ డివిజన్ నుండి శ్రీరామ్ రెడ్డి, పలు పార్టీల నేతలు చేరారు. వారందరికి కేటీఆర్ గులాబీ కండువాలు వేసి పార్టీలోకి ఆహ్వానించారు. పదేండ్ల పాటు సంక్షేమాన్ని, అభివృద్ధిని జోడెద్దుల్లాగా కేసీఆర్ పరుగులు పెట్టించారు. మొన్నటి ఎన్నికల్లో మనం ఓడిపోవడంతో మనకు జరిగిన నష్టం తక్కువ.. కానీ మన ఓటమితో తెలంగాణ సమాజానికి ఎక్కువ నష్టం జరిగింది. ఇది అక్షర సత్యం, వాస్తవం అని కేటీఆర్ స్పష్టం చేశారు. తెలంగాణ ఆత్మగౌరవాన్ని ఆకాశ స్థాయికి తీసుకుపోయి స్వరాష్ట్రాన్ని సాధించిన గులాబీ జెండా.. మన నాయకుడు కేసీఆర్. ఈ రికార్డును ఎవరూ చెరపలేరు. కేసీఆర్ ఆనవాళ్లను చెరిపేస్తామని ఎవరన్న అనుకుంటే అది వారి అజ్ఞానం. మిగతా..2లో

## ఐఎండీ వార్నింగ్..

# ఆ జిల్లాల్లో భారీ వర్షం..



2

- తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతావరణ పరిస్థితులు ఉన్నాయి.
- పగలు భగ భగ మండే ఎండలు చుక్కలు చూపిస్తుంటే..
- సాయంత్రం అయ్యే సరికి కుండపోత వర్షం కురుస్తోంది.

## భారత్ నుంచి అమెరికాకు...

# ఊహించని రీతిలో తగ్గిన విమాన ఛార్జీలు

- ఈ వేసవిలో భారత్ నుంచి అమెరికాకు విమాన చార్జీల్లో అనూహ్య తగ్గుదల
- ముఖ్యంగా ముంబై నుంచి బయలుదేరే విమానాల ధరల్లో గణనీయమైన మార్పు
- గత ఏడాదితో పోలిస్తే ఏప్రిల్-జూన్ మధ్య సగటు ధరలు 5-8 శాతం తగ్గుదల
- మే మధ్య ప్రయాణానికి ముంబై-న్యూయార్క్ వన్-వే టికెట్ రూ. 37,000 వరకు లభ్యం.
- అమెరికా విధానాల ప్రభావమే కారణమని కొందరు విశ్లేషకులు అభిప్రాయం.



2

ఢిల్లి : వేసవి వచ్చిందంటే చాలు, భారత్ నుంచి అమెరికా వెళ్లాలనుకునే వారికి విమాన చార్జీలు చుక్కలు చూపిస్తుంటాయి. కానీ, ఈసారి పరిస్థితి భిన్నంగా ఉంది. అనూహ్యంగా ఈ వేసవిలో అమెరికాకు విమాన టికెట్ ధరలు తగ్గుముఖం పట్టాయి. ముఖ్యంగా ముంబై నుంచి బయలుదేరే విమానాల ధరల్లో గణనీయమైన తగ్గుదల కనిపిస్తోంది. చాలా సంవత్సరాల తర్వాత వేసవి సీజన్‌లో ధరలు తగ్గడం ఇదే తొలిసారి కావడం గమనార్హం.

### తగ్గిన ధరలతో ప్రయాణికులకు ఊరట

ప్రయాణానికి కొన్ని వారాల ముందు టికెట్ బుక్ చేసుకుంటే ధరలు మరింత అందుబాటులో ఉంటున్నాయి. ఉదాహరణకు, మే నెల మధ్యలో ప్రయాణించేందుకు ముంబై నుంచి న్యూయార్క్‌కు వన్-వే టికెట్ ధర శనివారం నాటికి కేవలం రూ. 37,000గా నమోదైంది. ఇక రిటర్న్ టికెట్ ధరలు పరిశీలిస్తే, మధ్యప్రాచ్య విమానాశ్రయంలో

## సీఎం చంద్రబాబు

# 75వ జన్మదినోత్సవం

### 75 కేజీల కేక్‌లతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

- రాష్ట్రవ్యాప్తంగా సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు
- అనేక ప్రాంతాల్లో 75 కేజీల కేక్‌కట్ చేసి సంబరాలు
- ఆలయాల్లో ప్రజాప్రతినిధుల ప్రత్యేక పూజలు
- అనంతపురం క్లాక్ టవర్ వద్ద 75 అడుగుల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు.
- "స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పేరుతో రెండు సంపుటాలు




వివరాలు 2లో..

అమరావతి : తెలుగుదేశం అధినేత, సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవ వేడుకలు రాష్ట్రవ్యాప్తంగా ఘనంగా జరిగాయి. ఆయన అభిమానులు, టీడీపీ కార్యకర్తలు, నాయకులు భిన్న రూపాల్లో చంద్రబాబు పుట్టినరోజును నిర్వహించారు. భారీ కేకులు కోసి సీఎంకు శుభాకాంక్షలు చెప్పారు. ఆలయాల్లో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించారు.

### సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవం - 75 కేజీల కేక్‌లతో రాష్ట్రవ్యాప్తంగా సంబరాలు

75 కిలోల కేక్ కట్: మంగళగిరిలోని తెలుగుదేశం కేంద్ర కార్యాలయంలో చంద్రబాబు జన్మదిన వేడుకలను

## మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో

# మనసు ఉప్పొంగింది

- నేడు చంద్రబాబు పుట్టినరోజు
- 75వ జన్మదినం వేళ శుభాకాంక్షల వెల్లువ
- ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపిన చంద్రబాబు
- తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని ప్రకటన
- ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలని పునరుద్ఘాటన



అమరావతి : ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఇవాళ 75వ పుట్టినరోజు జరుపుకుంటున్నారు. ఆయనకు పార్టీలకు అతీతంగా జాతీయ స్థాయిలో నేతలు శుభాకాంక్షలు తెలిపారు. కూటమి నేతలు, టీడీపీ శ్రేణులు, సాధారణ ప్రజలు సైతం చంద్రబాబుకు బర్త్ డే విషెస్ తెలియజేశారు. ఈ క్రమంలో సీఎం చంద్రబాబు తనకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రజలు చూపిన అభిమానం, ఆప్యాయతతో మిగతా..2లో

## మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల

# నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

### మెగా డీఎస్సీ షెడ్యూల్‌ను ప్రకటించిన మంత్రి లోకేశ్

- పరీక్షలు పూర్తైన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదల
- రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు.
- ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ప్రతి ఔత్సాహికుడికి మీ క్షణం వచ్చేసింది.




అమరావతి : కూటమి ప్రభుత్వం ఎన్నికల హామీల అమలులో భాగంగా మరో కీలక ప్రకటన చేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు 75వ జన్మదినం సందర్భంగా ఆయన తనయుడు, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డీఎస్సీ షెడ్యూలు ప్రకటించారు. ఈ రోజు ఉదయం 10 గంటలకు మేనిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగాడీఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు చెప్పారు. మే 15 వరకు దరఖాస్తు చేసుకోవచ్చు: నేడే మెగా డీఎస్సీ ప్రకటన వెలువడనుంది. ఉదయం 10 గంటల నుంచి పాఠశాల విద్యాశాఖ వెబ్?సైట్?లో సమాచారం అందు బాటులో ఉంచుతారు. రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టుల భర్తీకి మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. కర్నూలులో అత్యధికంగా 1,817 ఎస్జీటీలు ఉన్నారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలనే సంకల్పంతో రాష్ట్రవ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ ఉద్యోగాలను మిగతా..2లో

## భారత్ నుంచి అమెరికాకు...

# ఊహించని రీతిలో తగ్గిన విమాన ఛార్జీలు

మొదటి పేజీ తరువాయి

ఎక్కువ సేపు ఆగే (లాంగ్ లేఓవర్) విమానానికి రూ. 76,000 నుంచి లభిస్తుండగా, ఢిల్లీ లేదా లండన్ మీదుగా తక్కువ విరామ సమయంతో (4 గంటల లోపు) ప్రయాణించే విమాన టికెట్‌ను రూ. 85,000కే పొందవచ్చు. తక్షణ ప్రయాణాలకు సైతం అనుకూలమైన కనెక్షన్లతో రిటర్న్ టికెట్ ధర సుమారు లక్ష రూపాయల వద్ద లభిస్తోంది.

గత ఏడాదితో పోలిస్తే తగ్గుదల

థామస్ కుక్ (ఇండియా) మరియు ఎస్ఓటిసి ట్రావెల్ ప్రెసిడెంట్ ఇండివర్ రస్తోగి ప్రకారం, గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది ఏప్రిల్-జూన్ మధ్య కాలంలో ఢిల్లీ, ముంబైల నుంచి కీలకమైన అమెరికా నగరాలకు సగటు విమాన చార్జీలు 5-8% తగ్గాయి. శాన్ ఫ్రాన్సిస్కో, న్యూయార్క్, లాస్ ఏంజిల్స్ వంటి నగరాలకు సగటు చార్జీలు గత ఏడాది రూ. 1.20-1.25 లక్షలు ఉండగా, ఈసారి రూ. 1.15 లక్షలకే లభిస్తున్నాయని ఆయన తెలిపారు.

కారణాలు ఏమిటి?

సాధారణంగా వేసవి సెలవుల్లో కుటుంబాలు, విద్యార్థులు అధిక సంఖ్యలో అమెరికాకు ప్రయాణిస్తుంటారు. దీంతో డిమాండ్ ఎక్కువగా ఉండి చార్జీలు అధికంగా ఉంటాయి. అయితే, ఈసారి ధరలు తగ్గడానికి అమెరికా అనుసరిస్తున్న కొన్ని విధానాలు కారణం కావచ్చని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. కరోనా తర్వాత అంతర్జాతీయ సర్వీసులు పునఃప్రారంభమైనా, రష్యా-ఉక్రెయిన్ యుద్ధం వంటి కారణాల వల్ల గతంలో చార్జీలు పెరిగాయి. కొన్ని అమెరికన్ విమానయాన సంస్థలు సర్వీసులు తగ్గించడం కూడా ప్రభావం చూపింది.

# జపాన్‌లో రేవంత్‌రెడ్డి పర్యావరణ ప్రవచనం..

మొదటి పేజీ తరువాయి

ఈ మాటలు నిన్నమొన్న ఎవరో ఎక్కడో మాట్లాడినట్టు ఉందే%ొ%! అని గుర్తుచేసుకుంటున్నారు.

ఇలాగేనా హైదరాబాద్‌ను కాపాడుకునేది?

ప్రకృతి క్షమిస్తుందా? అని రేవంత్‌రెడ్డి సంధించిన ప్రశ్నపైనా నెటిజన్లు సెటైర్లు వేస్తున్నారు. హైదరాబాద్‌కు ఆక్సిజన్ అందించే పచ్చదనాన్ని పారిశ్రామిక అభివృద్ధి పేరిట కాలరాయడం దారుణమని, పాలకులు భవిష్యత్తుకు అందించే వారసత్వ సంపద ఇదేనా? అని పర్యావరణవేత్తలు ఆవేదన వ్యక్తంచేస్తున్నారు ప్రతిపక్షాలనేతలు ప్రశ్నిస్తున్నారు.

ఢిల్లీ ఉదాహరణ జపాన్‌లో గుర్తొచ్చిందా?

ఇటీవల కంచగచ్చిబౌలిలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వం సాగించిన అటవీ, పర్యావరణ విధ్వంసం పర్యవసానాలు ఎలా ఉంటాయో వివరించేందుకు ఢిల్లీలోని కాలుష్యం తీవ్రతను పర్యావరణవేత్తలు ఉదహరించారు. దేశరాజధానిలోనే ప్రశాంతమైన గాలి పీల్చుకునే అవకాశం లేకుండాపోయిందని, పర్యావరణ విధ్వంసమే ఇందుకు కారణమని చెప్పారు. పార్లమెంట్, స్కూళ్లు, గవర్నమెంట్ ఆఫీసులు కూడా మూసివేసే పరిస్థితి వచ్చిందని, తెలంగాణ ప్రభుత్వం హైదరాబాద్ నగరాన్ని కూడా ఢిల్లీలా కాలుష్యకాసారంగా మారుస్తుందా? అడవిని నరికివేయడం ఏంటని సీఎం రేవంత్‌రెడ్డిని నిలదీశారు. జనం ఏవైతే ప్రశ్నలు సంధించారో.. ఇప్పుడు రేవంత్‌రెడ్డి అవే ప్రశ్నలను జనాలకు వేశారని.. మరి సమాధానం ఎవరు చెప్పాలని నెటిజన్లు నిలదీస్తున్నారు. ప్రజలు, పర్యావరణవేత్తలు, ప్రతిపక్షాలు అడిగిన ప్రశ్నలకు రేవంత్‌రెడ్డి సమాధానం చెప్పలేదు? పర్యావరణ విధ్వంసం, వన్యప్రాణి విషాదంపై ప్రశ్నించిన వాళ్లపై కేసులు పెడుతున్నారు. హంతకులే సంతాపం తెలిపినట్టు.. కొట్టినవాడే ఏడ్చినట్టు%ొ% ప్రజలు అడిగిన ప్రశ్నలనే జనాలను రేవంత్ అడిగితే ఏమనుకోవాలి? అని సోషల్ మీడియాలో జనాలు వ్యంగ్యాస్త్రాలు సంధిస్తున్నారు. నూరు ఎలుకలు తిన్నపిల్లి తీర్థయాత్రలకు పోయినట్టు రేవంత్‌రెడ్డి వైఖరి ఉందని మండిపడుతున్నారు. ప్రవచనాలు ఆపి%ొ% పర్యావరణాన్ని కాపాడే పని చూడాలని హితవు పలుకుతున్నారు.

విధ్వంసం మీరే చేసి.. విలువలు మీరే చెప్తారా?

ఇటీవల రేవంత్‌రెడ్డి ప్రభుత్వం కంచగచ్చిబౌలిలోని 129 ఎకరాల అడవిని మూడు రోజుల్లో నేలమట్టం చేసిన విషయాన్ని నెటిజన్లు ఈ సందర్భంగా గుర్తుచేస్తున్నారు. అడవి కాస్తా మైదానంగా మారిన దృశ్యాలు పర్యావరణ ప్రేమికులను, నగరవాసులను నిర్ఘాంతపోయేలా చేశాయని%ొ% సగటు ప్రజలను కలచివేశాయని పేర్కొంటున్నారు. కాంక్రీట్ జంగల్‌గా మారిపోతున్న నగరాల్లో ఓ చెట్టు నీడ కనిపించడమే పెద్ద ఊరట అని, అటువంటిది.. అంతటి అడవిని ఎంతలా కాపాడుకోవాలి కదా అని చెప్తున్నారు. పర్యావరణంపై ప్రేమ ఉంటే అడవిని ఎందుకు నరికివేశారని నిలదీస్తున్నారు.

## కేసీఆర్ మరోసారి సీఎం కావడం చారిత్రక అవసరం : కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

రేవంత్ రెడ్డి మీద నోరుపారేసుకుని మన నోరును కరాబ్ చేసుకోవాల్సిన అవసరం లేదు. ఎవరికి తెలంగాణ మీద ప్రేమ ఉంటది.. రైతులకు, పేదలకు, విద్యార్థులకు, మహిళలకు లాభమైతది అని చర్చ పెట్టాలి అని కేటీఆర్ సూచించారు. బీజేపీ దేశంలో మతం పిచ్చి లేపడం తప్ప చేసిందేమీ లేదు. ప్రపంచ ర్యాంకుల్లో వివిధ రంగాల్లో వెనక్కి పోతున్నాం. రేవంత్ నాయకత్వంలో తెలంగాణ వెనక్కి పోయినట్టే.. మోదీ నాయకత్వంలో దేశం వెనక్కి పోతుంది. నెగిటివ్ పాలిటిక్స్ తప్ప బీజేపీ చేసిందేమీ లేదు. మనం కేంద్రానికి ఇచ్చేది రూపాయి అయితే వాపస్ 45 పైసలు వస్తుంది. ఈ దేశానికి సాదుతున్న రాష్ట్రాల్లో మన తెలంగాణ కూడా ఒకటి. మత పిచ్చి అనేది మంచిది కాదు. సమాజాన్ని విచ్ఛిన్నం చేయకూడదు. హిందువులు ప్రమాదంలో ఉన్నారట. 2014 వరకు మంచిగా ఉన్న హిందువులు ఇప్పుడు ప్రమాదంలో ఉన్నరాట. స్వాతంత్ర్యం వచ్చినప్పటి నుంచి లేని పంచాయితీ ఇప్పుడు ఎందుకు కొత్తగా పెడుతున్నారు. రాజకీయం కోసం దేశాన్ని విడగొడుతున్నారు. మంచి పనులు చేసి ఓట్లు అడగాలి. హిందు, ముస్లిం, పాకిస్తాన్, జై శ్రీరాం, మోదీ.. ఈ ఐదు పదాలు చెప్పకుండా ఓట్లు అడిగేటోళ్లు ఎవరైనా ఉన్నారా..? అని కేటీఆర్ నిలదీశారు. తెలంగాణకు సంబంధించినంత వరకు అటు కాంగ్రెస్ ఇటు బీజేపీ రెండు శత్రువులే అని కేటీఆర్ పేర్కొన్నారు.

# సీఎం చంద్రబాబు 75వ జన్మదినోత్సవం

మొదటి పేజీ తరువాయి

ఘనంగా నిర్వహించారు. 75 కిలోల కేక్ కట్ చేశారు. రాజకీయాల్లోకి రావాలనుకునేవారికి మార్గదర్శి, దార్శనికుడు చంద్రబాబు అని టీడీపీ నేతలు కొనియాడారు. చంద్రబాబు అడుగుజాడల్లో నడుస్తూ ఆయన ఆశయాల సాధనకు మద్దతుగా నిలుస్తామన్నారు. "స్వర్ణాంధ్రప్రదేశ్ సారథి నారా చంద్రబాబు నాయుడు అసెంబ్లీ ప్రసంగాలు" పేరుతో రెండు సంపుటాలు ఉన్న పుస్తకాన్ని ఉప సభాపతి రఘురామ, కేంద్ర మాజీమంత్రి అశోక్ గజపతిరాజు అసెంబ్లీ కమిటీ హాల్‌లో ఆవిష్కరించారు. విజయవాడ ఇంద్రకీలాద్రిపై దుర్గామల్లేశ్వరస్వామి సన్నిధిలో చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా ప్రత్యేక పూజలు, హోమాలు చేశారు. 75 అడుగుల చిత్రపటానికి పాలాభిషేకం: తిరుపతి అలిపిరి శ్రీవారి పాదాల వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలు కొబ్బరికాయలు కొట్టి వేంకటేశ్వరస్వామి, సప్తగిరి గో ప్రదక్షిణశాలలోని కృష్ణుని ఆలయాల్లో పూజలు నిర్వహించి గోవులకు దాణా పెట్టారు. తిరుమల శ్రీవారి ఆలయ అఖిలాండం వద్ద సీఎం అభిమానులు 750 కొబ్బరి కాయలు కొట్టి ఏడున్నర కేజీల కర్పూర హారతులు సమర్పించారు. శ్రీ సత్యసాయి జిల్లా కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ దివ్యాంగ పాఠశాల విద్యార్థులకు దుస్తులు పంపిణీ చేసి ఆర్?డీటీ సంస్థకు లక్ష రూపాయలు విరాళం ఇచ్చారు. అనంతపురం క్లాక్ టవర్ వద్ద 75 అడుగుల చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఆయుర్ దేవత హోమం: నంద్యాల జిల్లా బనగానపల్లి ఆసుపత్రిలో మంత్రి జనార్దన్‌రెడ్డి కేక్ కట్ చేసి రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కర్నూలులో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో మంత్రి టీజీ భరత్, ఎంపీ బస్తిపాటి నాగరాజు రక్తదానం చేశారు. నెల్లూరు జిల్లా ఆత్మకూరులో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఆయుర్ దేవత హోమం నిర్వహించారు. వేద పండితులు చంద్రబాబుకు ఆశీస్సులు అందించారు. ఒంగోలు తెలుగుదేశం కార్యాలయంలో ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి, ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌లు కలిసి కేక్ కట్ చేశారు. ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి కనిగిరిలోని కమ్యూనిటీ వైద్యశాలలో రోగులకు పాలు, పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు.

### 'అనితర సాధ్యుడు - నా మిత్రుడు చంద్రబాబుకి పుట్టినరోజు శుభాకాంక్షలు'

ఆకట్టుకున్న ఫోటో గ్యాలరీ: గుంటూరులో జరిగిన సీఎం పుట్టినరోజు వేడుకల్లో జిల్లాకు చెందిన టీడీపీ ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. నేతలు, కార్యకర్తలతో కలిసి కేక్ కట్ చేశారు. చంద్రబాబు పుట్టినరోజు సందర్భంగా తిరుమలలో ఒక రోజు అన్నదాన నిమిత్తం 44 లక్షల రూపాయలను భాష్యం విద్యాసంస్థల ఛైర్మన్ రామకృష్ణ విరాళంగా అందజేశారు. విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన చంద్రబాబు ఫోటో గ్యాలరీ అందరినీ ఆకట్టుకుంది. బుద్దా వెంకన్న ఆధ్వర్యంలో చంద్రబాబు భారీ కటౌట్ ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. పశ్చిమ గోదావరి జిల్లా పాలకొల్లులో మంత్రి నిమ్మల రామానాయుడు ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. పేద మహిళలకు చీరలు దివ్యాంగులకు బియ్యం, నిత్యావసరాలు, పండ్లు మంత్రి అందజేశారు. కాకినాడ జిల్లా జగ్గంపేటలో ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ ఆధ్వర్యంలో సరిగ్గా అర్ధరాత్రి 12 గంటలకు 75 కిలోల కేక్ కోసి సంబరాలు చేసుకున్నారు. హోం మంత్రి అనిత ప్రత్యేక పూజలు: రాజమహేంద్రవరం ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ కేక్ కట్ చేసి, చంద్రబాబు




చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అనేకచోట్ల అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు. అనకాపల్లి జిల్లాలోని ఉపమాక వెంకటేశ్వర స్వామి దేవాలయంలో హోం మంత్రి అనిత ప్రత్యేక పూజలు నిర్వహించారు. పార్వతీపురం ఎమ్మెల్యే విజయ్ చంద్ర ఆధ్వర్యంలో సర్వమత ప్రార్థనలు చేశారు. సాలూరు వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి ఆలయంలో మంత్రి సంధ్యారాణి ప్రత్యేక పూజలు నిర్వహించారు. కేంద్ర మంత్రి రామ్మోహన్ శ్రీకాకుళంలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యకర్తలు, నాయకులు రక్తదానం చేశారు. శ్రీకాకుళం జిల్లా అరసవల్లి సూర్యనారాయణ స్వామి దేవాలయంలో ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు చంద్రబాబు కుటుంబసభ్యుల గోత్ర నామాలతో సూర్య నమస్కారాలు చేయించారు. వారం రోజుల పాటు వేడుకలు: చంద్రబాబు 75వ పుట్టినరోజు వేడుకలను విదేశాల్లోని ఆయన అభిమానులు ఘనంగా జరుపుకున్నారు. జర్మనీలోని హాంబర్గ్ నగరంలో ఉంటున్న తెలుగువారు ఎన్?ఆర్?ఐ టీడీపీ జర్మనీ విభాగం ఆధ్వర్యంలో వారం రోజుల పాటు వివిధ నగరాల్లో వేడుకలను నిర్వహించనున్నట్లు ఎన్?ఆర్?ఐ టీడీపీ ప్రతినిధులు తెలిపారు. సింగపూర్‌లో సైతం చంద్రబాబు పుట్టినరోజును ఆయన అభిమానులు జరుపుకున్నారు. దేశ రాజధాని దిల్లీలో టీడీపీ నేతలు చంద్రబాబు పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు.

# ఐఎండీ వార్నింగ్.. ఆ జిల్లాల్లో భారీ వర్షం..

మొదటి పేజీ తరువాయి

హైదరాబాద్, ఏప్రిల్ 20: తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర వాతారణ పరిస్థితులు ఉన్నాయి. పగలు భగ భగ మండే ఎండలు చుక్కలు చూపిస్తుంటే.. సాయంత్రం అయ్యే సరికి కుండపోత వర్షం కురుస్తోంది. తాజాగా హైదరాబాద్ వాతావరణ కేంద్రం కీలక ప్రకటన విడుదల చేసింది. ద్రోణి ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా విస్తారంగా వర్షాలు కురిసే అవకాశం ఉందని ప్రకటించారు. ముఖ్యంగా దక్షిణ తెలంగాణ జిల్లాలకు భారీ సూచన జారీ చేశారు. పలు చోట్ల మోస్తరు వర్షాలు కురిసే అవకాశం ఉందని తెలిపారు. వాతావరణ శాఖ అధికారుల వెల్లడించిన వివరాల ప్రకారం.. దక్షిణ తెలంగాణ ప్రాంతంలోని పలు జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షం కురిసే అవకాశం ఉందన్నారు. మరికొన్ని జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడి భారీ వర్షం కురిసే ఛాన్స్ ఉందని చెప్పారు. ఇక 30 నుంచి 40 కిలోమీటర్ల వేగతంలో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని వాతావరణ శాఖ తెలిపింది.

ఈ జిల్లాల్లో భారీ వర్షం..

వాతావరణ శాఖ తాజా నివేదిక ప్రకారం.. హైదరాబాద్, ఉమ్మడి రంగారెడ్డి, వరంగల్, నల్గొండ, మహబూబ్‌నగర్, ఖమ్మం జిల్లాల్లో భారీ వర్షం కురవనుంది. రానున్న మూడు రోజుల పాటు ఈ ప్రాంతాల్లో మోస్తరు వర్షాలు కురుస్తాయన్నారు. నాగర్‌కర్నూల్, నారాయణపేట, జోగులాంబ గద్వాల, వనపర్తి జిల్లాల్లోనూ భారీ వర్షం కురిసే అవకాశం



ఉందని చెప్పారు.

**పలు ప్రాంతాల్లో భారీ వర్షం..**

ఉదయం నుంచి సాయంత్రం వరకు ఎండ దంచికొట్టగా.. సాయంత్రం అయ్యే సరికి రాష్ట్ర వ్యాప్తంగా వాతావరణం ఒక్కసారిగా చల్లబడింది. సాయంత్రం సమయంలో హైదరాబాద్ సహా పలు జిల్లాల్లో వర్షం కురిసింది. భారీ ఈదురు గాలులతో పలు ప్రాంతాల్లో చెట్లు నేల కూలాయి. విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడింది.

# మీరు చూపిన అభిమానం, ఆప్యాయతతో మనసు ఉప్పొంగింది

మొదటి పేజీ తరువాయి

మనసు ఉప్పొంగిందని పేర్కొన్నారు. తెలుగుజాతి అభ్యున్నతికి పునరంకితం అవుతానని తన పుట్టినరోజు సందర్భంగా సీఎం చంద్రబాబు సంకల్పం ప్రకటించారు. ప్రపంచంలోనే శక్తిమంతంగా తెలుగుజాతి ఉండాలన్నది తన అభిమతమని పునరుద్ఘాటించారు. జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన వారికి ధన్యవాదాలు తెలుపుతూ ఎక్స్ లో ఈ మేరకు పోస్టు చేశారు. "నా పుట్టినరోజున మీరు అందించిన శుభాకాంక్షలు, మీరు చూపించిన అభిమానం, ఆప్యాయతతో నా మనసు ఉప్పొంగింది. ఇప్పటివరకు నా ప్రయాణంలో నాకు తోడుగా నిలిచినందుకు మీ అందరికీ కృతజ్ఞతలు. 75 ఏళ్ల నా జీవన ప్రయాణంలో, 47 ఏళ్ల నా రాజకీయ ప్రస్థానంలో నాకు ఎల్లప్పుడూ తోడునీడగా ఉండి, నన్ను ముందుకు నడిపించిన ప్రతి ఒక్కరికీ ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నాను. ప్రజాసేవ చేసేందుకు నాలుగోసారి ముఖ్యమంత్రిగా అవకాశమిచ్చిన తెలుగు ప్రజలకు ఎప్పటికీ రుణపడి ఉంటాను. ఇది ఎవరికీ దక్కని అరుదైన గౌరవం%ొ% అపురూప అవకాశం. మీ ఆదరాభిమానాలు, నాపై మీరు ఉంచిన నమ్మకం నాలో బాధ్యతను, నిబద్ధతను మరింత పెంచాయి. తెలుగు సమాజ పురోగతి కోసం అలుపులేకుండా పనిచేసేలా మీరంతా నాలో ఉత్సాహం నింపారు. మీ భవిష్యత్ కలలు, ఆకాంక్షలను సాకారం చేయాడానికి నిరంతరం కష్టపడి పనిచేస్తానని మాటిస్తున్నాను. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాభివృద్ధి కోసం, తెలుగు ప్రజల అభ్యున్నతి కోసం పునరంకితమవుతానని నా జన్మదినం రోజున వినమ్రంగా తెలియజేస్తున్నాను. స్వర్ణాంధ్ర-2047 విజన్ మీ అందరి ఆకాంక్షల సమాహారం. మీ మద్దతుతో, మీ సహకారంతో, సమిష్టి కృషితో ఆ కలను నిజం చేస్తాను. నా ప్రతీ అడుగు, నా ప్రతీ ఆలోచన, ప్రతీ కార్యక్రమం మీ ఉజ్వల భవిష్యత్తు కోసమే. అందరికీ అవకాశాలు కల్పించేలా, ప్రతి పౌరుడి భవిష్యత్తుకు భరోసా నిచ్చేలా పాలన అందిస్తాను. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ ఆవిష్కరణలకు , అవకాశాలకు కేంద్రంగా మలచాలనేది నా తపన. 'థింక్ గ్లోబల్లీ-యాక్ట్ గ్లోబల్లీ' విధానంతో రాష్ట్రాన్ని నాలెడ్జ్ ఎకానమీగా తీర్చిదిద్దుకుందాం . సమాజంలో అసమానతలు పోవాలి. పేద-ధనిక వర్గాల మధ్య అంతరాలు తగ్గాలి. పేదరికం లేని సమాజం స్థాపించాలనేదే నా సంకల్పం. అందుకే పీ4 కార్యక్రమానికి శ్రీకారం చుట్టాం... మూడు దశాబ్దాల నాడు నేను ప్రవేశపెట్టిన 'జన్మభూమి' సమాజంలో ఎంతో మార్పుతెచ్చింది. ఈసారి తీసుకువచ్చిన 'పీ4'తో రాష్ట్రంలో పేద కుటుంబాలను... స్వర్ణ కుటుంబాలుగా చేయాలనేది నా ప్రయత్నం. ప్రతి సంపన్న వ్యక్తి పేదవాడి శ్రేయస్సు కోసం పాటుపడాలి. వ్యక్తి శ్రేయస్సే... సమాజ శ్రేయస్సుగా నేను విశ్వసిస్తాను. జనం మన బలం... జనాభా సమర్థ నిర్వహణ ద్వారా సమగ్ర అభివృద్ధి సాధించవచ్చు. ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా తెలుగు ప్రజలు సాధిస్తున్న విజయాలు మనకెంతో గర్వకారణంగా నిలుస్తున్నాయి. అత్యధిక తలసరి ఆదాయం ఆర్జిస్తున్నవారిలో ముందువరుసన ఉన్నాం. మనం కలిసికట్టుగా పనిచేస్తే మరిన్ని తిరుగులేని విజయాలు సాధించగలం. 2047 నాటికి ప్రపంచంలోనే శక్తివంతమైన జాతిగా తెలుగు జాతిని నిలపాలన్నదే నా అభిలాష. ఆత్మగౌరవం, ఆత్మవిశ్వాసం తెలుగు ప్రజల రక్తంలోనే ఉంది. దేశభక్తి చాటేలా వికసిత్ భారత్, స్వర్ణాంధ్ర లక్ష్యాల సాధనకు చేయిచేయి కలుపుదాం. నాతో పాటు, అందరూ ఇందులో భాగస్వాములు అయ్యేలా ఆహ్వానిస్తున్నాను. నా పుట్టినరోజు సందర్భంగా మారుమూల పల్లె నుంచి దేశ, విదేశాల వరకు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన కార్యకర్తలకు, నాయకులకు, అభిమానులకు, ప్రజలకు....అందరికీ మరోసారి ధన్యవాదాలు" అంటూ తన ట్వీట్ లో పేర్కొన్నారు.

# రైతులకు మహాప్రసాదం భూభారతి

మొదటి పేజీ తరువాయి

పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని,

ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.

ధరణి నాలుగు గోడల మధ్య తయారు చేసిన చట్టం

చెప్పినట్లే ధరణిని బంగాళాఖాతంలో కలిపేశాం

సాదాబైనామా రైతులకు పరిష్కారం చూపాం

అవగాహన సదస్సులో రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి



గద్వాల, ధరూర్ : పేదరైతు కన్నీరు తుడవాలని రేవంత్‌రెడ్డి నాయకత్వంలో భూభారతి చట్టం తీసుకువచ్చామని, ఇది రైతులకు మహా ప్రసాదం లాంటిదని రెవెన్యూ, గృహనిర్మాణ, పౌరసంబంధాల శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ధరణి నలుగురు వ్యక్తులు, నాలుగు గోడల మధ్య కూర్చొని తయారు చేసిన చట్టం. ఇది పేద ప్రజలను రైతులను ఆదాలపాతాలానికి తొక్కిందని ఆరోపించారు. అందుకే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ధరణి చట్టాన్ని బంగాళఖాతంలో కలిపేశారని అన్నారు. శనివారం జోగుళాంబ గద్వాల జిల్లా ధరూర్ మండల కేంద్రంలో భూ భారతి 2025 చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలతో పాటు ధరణి ద్వార కలిగిన ఇబ్బందులు, దానితో నష్టపోయిన రైతులకు అండగా ఉండేం దుకు భూభారతి చట్టం వచ్చామని వివరించారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వంలో రైతు పేరు, సర్వేనెంబర్లు, భూమి విస్తీర్ణం తప్పుగా పడితే రూ.1000 చెల్లించి దరఖాస్తు చేసుకొని ఎమ్మార్వో, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరిగినా పరిష్కారం లభించేం ది కాదని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో ఇప్పుడు భూ భారతి చట్టం ద్వార అధికారులు మీ గ్రామానికే వచ్చి రూపాయి ఖర్చు లేకుండా పరిష్కారం చూపుతారని తెలిపారు. సాదాబైనామాతో కొనుగోలు చేసి తరతరాలుగు పాస్ పుస్తకాలు లేకుండా వ్యవసాయం చేస్తున్నారో వారందరికి ఈ చట్టం పరిష్కారం చూపుతోందని వివరించా రు. అయితే 2020 ధరణి చట్టంలో రిజిస్ట్రేషన్ చేసుకొన్న అర్హులైన దరఖాస్తు దారులందరికీ పరిష్కారం చూపుతుందని వివరించారు. ఈ చట్టంలో ఏవైనా తప్పులు జరుగుతాయోనని మొదట పైలట్ ప్రాజెక్టుగా అమలు చేస్తున్నట్లు చెప్పారు. నాలుగు దిక్కుల నాలుగు జిల్లాలో నాలుగు మండలాల్లో దీనిని పరిశీలన చేస్తున్నామని వివరించారు. మే మొదటి వారం నుంచి రెవెన్యూ అధికారులు మీ గ్రామానికి వచ్చి రైతులతో దరఖాస్తులు స్వీకరించి జూన్ 2వ తేదీ నాటికి పరిష్కారం చూపుతారని వివరించారు. ప్రతీ మనిషికి ఆధార్ కార్డు ఎలా ఉందో భవిష్యత్తు లో భూమికి కూడా భూధార్ కార్డును ఇచ్చేందుకు చట్టం లో పెట్టాం. దరణి చట్టంలోని లోపం వలన సాదాబైనామా దరఖాస్తులు 9,26,000 ? పెండింగ్‌లో ఉన్నా యని తెలిపారు. అందులోని అర్హులైన వారికి పరిష్కారం చూపిస్తామని వివరించారు. గత ప్రభుత్వంలో కొందరు భూములు లేకపోయిన రైతబంధు తీసుకున్నారు. వారందరిని ఏరిపారేస్తున్నామని వివరించారు. దేశంలో ఎక్కడా లేని విధంగా సన్నబియ్యం పంపిణీ, రూ.500లకే గ్యాస్ తదితర పథకాలను అమలు చేస్తున్నామని వివరించారు. త్వరలో జిల్లాలో రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ పాఠశాలకు శంకుస్థాపన చేస్తామని వివరించారు. కార్యక్రమంలో ఎంపీ డాక్టర్ మల్లు రవి, డీసీసీబీ చైర్మన్ విష్ణువర్ధన్‌రెడ్డి, కలెక్టర్ బీఎం సంతోష్, అదనపు కలెక్టర్లు లక్ష్మీనారాయణ, నర్సింగరావు తదితరులు పాలొన్నారు.

**- అలిగిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్**

**- స్టేజీ కింద ప్రజలతో కలిసి కూర్చున్న సరిత**

మంత్రి పర్యటన ఉద్రిక్తతల మధ్య సాగింది. ఎమ్మెల్యే వర్గం 30 వాహనాలతో కాన్వాయ్ రాగా.. సరిత వర్గం కూడా దాదాపు అన్ని వాహనాలతో వచ్చారు. సమావేశం ప్రాంగణానికి మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి చేరుకోగానే సభావేదికపైకి పిలిచారు. ఆ తర్వాత ఎమ్మెల్యే, ఎంపీలను పిలిచారు. మంత్రి వెంట వచ్చిన మాజీ ఎమ్మెల్యే సంపత్‌కుమార్, కాంగ్రెస్ పార్టీ గద్వాల ఇన్‌చార్జి సరితలను పిలవకపోవడంతో కార్యకర్తలు, నాయకులు నిరసనతో పెద్దఎత్తున నినాదాలు చేశారు. ఈ గందరగోళం మధ్యనే సభ ప్రారంభమైంది. ఆ వెంటనే సంపత్‌కుమార్ అక్కడి నుంచి వెళ్లి మంత్రి వాహనంలో కూర్చున్నారు. సరిత వేదిక కింద కుర్చీలో కూర్చున్నారు. సరిత వర్గం వారు ఎంపీతో వాగ్వాదం చేయడంతో ఎంపీ మల్లురవి కూడా కిందనే సరిత వద్ద కూర్చున్నారు. ఎమ్మెల్యే ప్రసంగిస్తుండగా ఇరువర్గాల నాయకులు అనుకూల, వ్యతిరేక నినాదాలు చేశారు. మంత్రి పొంగులేటి మాట్లాడే సమయంలో మాత్రం అందరు శ్రద్ధగా విన్నారు. వాహనంలో వెళ్లేటప్పుడు మంత్రి రెండు నిమిషాలు సరిత, తిరుపతయ్యలతో మాట్లాడి వెళ్లిపోయారు.

# మెగా డీఎస్సీ షెడ్యూల్ విడుదల - నేటి నుంచి దరఖాస్తుల స్వీకరణ

మొదటి పేజీ తరువాయి

ప్రభుత్వం భర్తీ చేయనుంది. ఉపాధ్యాయ అభ్యర్థులు ఏప్రిల్ 20 నుంచి మే 15 వరకు ఆన్?లైన్?లో దరఖాస్తు చేసుకోవచ్చు. జూన్ 6 నుంచి జులై 6 వరకు పరీక్షలు: జూన్ 6 నుంచి జులై 6 వరకు కంప్యూటర్ ఆధారిత పరీక్షలు నిర్వహిస్తారు. మెగా డీఎస్సీకి సంబంధించిన పూర్తి సమాచారం, సంబంధిత జీవోలు, ఉపాధ్యాయ పోస్టుల వివరాలు, పరీక్షా షెడ్యూలు, సిలబస్, సహాయ కేంద్రాల వివరాలు పాఠశాల విద్యాశాఖ వెబ్?సైట్?లో అందుబాటులో ఉంటుంది. పరీక్షల సిలబస్ తదితర వివరాలను నేడు వెల్లడించనున్నారు. పూర్తి వివరాలు ఈ వెబ్?సైట్?లలో లభ్యం కానున్నాయి. పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ': ఆన్?లైన్? ద్వారా ఫీజుల చెల్లింపు, దరఖాస్తులు స్వీకరించనున్నారు. అన్ని పరీక్షలు పూర్తయిన రెండో రోజున ప్రాథమిక 'కీ' విడుదలవుతుంది. తర్వాత ఏడు రోజులపాటు అభ్యంతరాలు స్వీకరిస్తారు. అభ్యంతరాల స్వీకరణ గడువు ముగిసిన ఏడు రోజుల తర్వాత తుది 'కీ' విడుదల కానుంది. ఆ తర్వాత వారం రోజులకు మెరిట్ జాబితా ప్రకటిస్తారు. మెగా డీఎస్సీలో ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 16,347 ఉపాధ్యాయ పోస్టులు భర్తీ చేయనుంది. వీటిలో జిల్లా స్థాయిలో 14,088, రాష్ట్ర జోనల్ స్థాయిలో 2,259 పోస్టులున్నాయి. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తులు, పురపాలక,




గిరిజన ఆశ్రమ పాఠశాలలు, జువెనైల్ సంక్షేమ పాఠశాలల్లోని ఖాళీలకు జిల్లా స్థాయిలో నియామకాలు చేపడతారు. బధిర, అంధ పాఠశాలలు, ఏపీ రెసిడెన్షియల్, ఏపీ ఆదర్శ పాఠశాలలు, సాంఘిక, బీసీ, గిరిజన సంక్షేమ పాఠశాలల్లోని పోస్టులను రాష్ట్ర, జోనల్ స్థాయిల్లో భర్తీ చేయనున్నారు. ఆ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష: ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 13,192 ఖాళీలు ఉండగా, గిరిజన ఆశ్రమ పాఠశాలల్లో 881, జువెనైల్ పాఠశాలల్లో 15, రాష్ట్ర స్థాయిలో భర్తీ చేసే బధిరులు, అంధుల పాఠశాలల్లో 31 పోస్టులు ఉన్నాయి. ప్రిన్సిపల్, పీజీటీ, టీజీటీ పోస్టులకు పేపర్-1గా ఆంగ్ల భాష నైపుణ్య పరీక్ష నిర్వహిస్తారు. ఇందులో ఓసీ, బీసీ, ఈడబ్ల్యూఎస్ వారికి 60 మార్కులు, ఎస్సీ, ఎస్టీ, దివ్యాంగులకు 50 మార్కులు వస్తేనే అర్హత సాధించినట్లు పరిగణిస్తారు. ఇందులో అర్హత సాధిస్తేనే పేపర్-2 మార్కులు లెక్కిస్తారు. ప్రిన్సిపల్, పీజీటీలకు 100 మార్కులకు పరీక్ష ఉంటుంది. టీజీటీ, స్కూల్ అసిస్టెంట్, ఎస్జీటీ పోస్టులకూ ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) వెయిటేజీ 20 శాతం ఉంటుంది. ప్రభుత్వ, జిల్లా, మండల పరిషత్తు, పురపాలక పాఠశాలల్లో మొత్తం 19,192 ఖాళీల్లో ఎస్జీటీలు 5,985 ఉన్నాయి. ఎస్జీటీ పోస్టులు అత్యధికంగా కర్నూలు జిల్లాలో 1,817, అత్యల్పంగా ప్రకాశం జిల్లాలో 106 ఉన్నాయి. వీటిలో సబ్జెక్టు టీచర్ పోస్టుల్లో సాంఘికశాస్త్రానికి 1,329, ఆంగ్ల భాషకు 1,032 పోస్టులున్నాయి. స్కూల్ అసిస్టెంట్ వ్యాయామ విద్య ఉపాధ్యాయ పోస్టులు 1,664 భర్తీ చేయనున్నారు. ఈటీవీ భారత్ తరఫున ఆల్ ది? బెస్ట్: మెగా డీఎస్సీ షెడ్యూల్ను విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ ఎక్స్ ద్వారా విడుదల చేశారు. ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న మెగా డీఎస్సీ కల సాకారం కానుంది. మేనిఫెస్టోలోని కీలక హామీని నెరవేరుస్తూ 16,347 ఉపాధ్యాయ పోస్టులకు మెగాడీఎస్సీ నోటిఫికేషన్ నేడు ఉదయం 10 గంటలకు విడుదల కానుంది. అంకిత భావం, అర్హత కలిగిన ఉపాధ్యాయుల నియామకం ద్వారా పాఠశాలలు, కమ్యూనిటీల సాధికారతలో ఇది ఒక చారిత్రాత్మక ముందడుగును సూచిస్తుంది. ఓర్పు, పట్టుదలతో ఎదురుచూసిన ప్రతి ఔత్సాహికుడికి మీ క్షణం వచ్చేసింది. అందరికీ ఈటీవీ భారత్ తరఫున ఆల్ ది? బెస్ట్.

తెలంగాణ సేన
TELANGANA SENA TELUGU DAILY
తెలుగు దినపత్రిక
సోమవారం 21 - 04 - 2025

## నిరాశ్రయులు, సంచారజాతుల కుటుంబాలకు దుస్తులు ఔషధాలు పంపిణి



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** హైదరాబాద్ మహా నగరంలో రోడ్ల పక్కన ఫుట్పాత్లై జీవనాధారంగా జీవనం సాగిస్తున్న అనాథలు, అభాగ్యులు, నిరుపేదలకు దుప్పట్లు, దుస్తులు, బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణి చేసి వివిధ రుగ్మతలతో బాధపడుతున్న వారిని గుర్తించి ఔషధాలను అందించాము. ఈ కార్యక్రమములో ప్రెసిడెంట్ డాక్టర్. వై. సంజీవ కుమార్, వైస్ ప్రెసిడెంట్ ఓ.పావని సేవాసభ్యులు పాల్గొన్నారు.

## సోనియా. రాహుల్ గాంధీ పై కేసులను వెంటనే ఎత్తివేయాలి

దేశి సాయి పటేల్

నర్సంపేట పట్టణ యూత్ కాంగ్రెస్ కార్యదర్శి



**నర్సంపేట తెలంగాణ సేన :** నేషనల్ హెరాల్డ్ కేసులో రాజకీయ కక్షతోనే కాంగ్రెస్ నేతలు సోనియా రాహుల్ గాంధీ పై %జుజు% తప్పుడు కేసు చేసిందని వెంటనే కేసులను ఎత్తివేయాలని పట్టణ యువజన కాంగ్రెస్ కార్యదర్శి దేశి సాయికిరణ్ పటేల్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మోడీ ప్రభుత్వం చట్టం అతిక్రమించి కాంగ్రెస్ నేతలపై తప్పుడు కేసులు పెట్టి రాజకీయ దృష్టి కోణంలో వారిని లక్ష్యంగా చేసుకున్నారని విమర్శించారు. తమ పార్టీకి చెందిన పత్రికలో తాము పెట్టు బడులు పెడితే మనీ లాండరింగ్ ఎలా అవుతుందని ప్రశ్నించారు. బీసీ రిజర్వేషన్లు ఆమలు ఎస్సీ వర్గీకరణ బిల్లు ఆమోదంతో కాంగ్రెస్ రాహుల్ గాంధీకి వచ్చిన ప్రజాదరణ చూసి తట్టుకోలేక చార్జి షీట్ లో కాంగ్రెస్ అగ్ర నేతల సోనియా రాహుల్ పేర్లను మోడీ ప్రభుత్వం నమోదు చేయించి డైవర్షన్ పాలిటిక్స్ కు పాల్పడుతుందని విమర్శించారు నేషనల్ హెరాల్డ్ కేసుల్లో సోనియా రాహుల్ గాంధీ చార్జిషీట్ లో నమోదు చేయడాన్ని ఖండించారు.

# ఖబర్దార్ రాకేష్ రెడ్డి



**ములుగు తెలంగాణ సేన :** అనుచిత వ్యాఖ్యలు,అవాస్తవాలు మాట్లాడటం కాదు,చేతనైన నిజ నిర్ధారణ చేయాలి.10 ఏండ్లకాలంలో ప్రజలు పడిన అరిగోసలు మాకు తెల్వదా?గతంలో జరిగిన సంఘటనలు మీరు గుర్తుకు రావడం లేదా?ఎంతో మంది ఆత్మగోషలు,ఆర్తనాదాలు మధ్య మీ చెవులు పనిచేయలేదా?దమ్ముంటే చర్చకు దిగుదాం,ప్రభుత్వ పరిపాలనైన,ప్రజా సంక్షేమమైనా!జిల్లా అధ్యక్షులు మామిడిశెట్టి.కోటి టిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత రోజులు నీలోఫర్ హాస్పిటల్ లో నవజాతి శిశుల మరణాలు కనబడలేదు. ఏజెన్సీ ప్రాంతాల తల్లుల పురిటి నొప్పులు రోదన వినబడలేదు చంటి పిల్లల తల్లులను జైల్లో పెట్టినప్పుడు ఆ పిల్లలు హారిగోషాలు వినబడలేదు అధికారంలో ఉన్న పది సంవత్సరాలు బాధ్యత రహితంగా ఉన్న మీరా నీతులు చెప్పేది. ఇప్పటికీ టిఆర్ఎస్ నాయకులకు జ్ఞానోదయం కాలేదు.ఎంతసేపు అధికారం కావాలంటే దురాహంకారతో మాట్లాడుతున్నారే తప్ప ప్రజల సంక్షేమం గురించి గానీ సమాజం గురించి గానీ ఎక్కడ ఆలోచించడం లేదు తప్పుడు పనులు చేసే వారికి ఎంత మంచి పని చేసినా తప్పుగానే కనిపిస్తాది.అబద్దాలను ప్రచారం చేస్తూ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారు అహంకారంతో మాట్లాడుతున్నారు.అమ్మ పెట్టదు అడక్కు నివ్వరు అన్న చందంగా టిఆర్ఎస్ అధికారంలో ఉన్నంత రోజులు ప్రజలను పట్టించుకోలేదు.ఇప్పుడు ప్రజా ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు అందుతుంటే అబద్దాలు, విష ప్రచారం చేస్తున్నారు.శకుని నీతి టిఆర్ఎస్ నాయకుల నీటి ఒకటే అన్న చందంగా ఇక్కడ స్పష్టంగా అర్థం అవుతుంది.అర్హత లేనప్పటికీ రాజ్యనీతిని మరిచి రాముడికి అడవికి పంపిన కైకేయునితి లాగా టిఆర్ఎస్ దొరల అహంకారానికి అద్దం పడుతుంది.రాజకీయ టిఆర్ఎస్ బిజెపి నాయకుల తప్పుదోవ పట్టించారని బాధిత కుటుంబ సభ్యులు స్వయంగా బయటికి వచ్చి చెబుతుంటే మళ్లీ అదే అబద్ధాన్ని ప్రచారం చేయడం వాళ్ల రాజకీయ దృహంకారాన్ని ప్రజలు గమనిస్తున్నారు.

## ప్రథమ వర్ధంతికి హాజరైన ఎమ్మెల్యే దొంతి



**చెన్నారావుపేట తెలంగాణ సేన :** చెన్నారావుపేట మండలం ఝల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు తొగరు చెన్నారెడ్డి గారి తల్లి గారైనా తొగరు విజయమ్మ సంవత్సరికం కార్యక్రమం లో పాల్గొన్న నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి వారితో పాటు నియోజకవర్గ నాయకులు, మండల నాయకులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్కతుర్తి బహిరంగ సభ స్థలాన్ని సందర్శించిన నాయకులు




**చండూరు, తెలంగాణ సేన :** ఈనెల 27న ఎలక్క తుర్తి లో జరిగే బిఆర్ఎస్ బహిరంగస్థలాన్ని ఆదివారం మండలానికి చెందిన పలువురు ముఖ్య నాయకులు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తో కలిసి వెళ్లి సందర్శించారు. బహిరంగ సభకు వచ్చే కార్యకర్తలకు, ప్రజలకు అభిమానులకు, ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు జరుగుతున్నాయని పెద్ద ఎత్తున తరలివచ్చి బహిరంగ సభను జయప్రదం చేయాలని ప్రజలను,కార్యకర్తలను వారు కోరారు. సందర్శించిన వారిలో రాష్ట్ర నాయకులు ఎత్తపు మధుసూదన్ రావు, కార్మిక విభాగం జిల్లా అధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి , మండల పార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన వెంకన్న , మాజీ జెడ్పిటిసి అన్నపర్తి సంతోష్ శేఖర్, యువజన విభాగం అధ్యక్షులు ఉజ్జిని అనిల్ రావ్, బొడ్డు సతీష్, నక్క సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట ఉదయశ్రీ హైస్కూల్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం. 2009-2010 బ్యాచ్




**నర్సంపేట తెలంగాణ సేన :** వరంగల్ జిల్లా నర్సంపేట పట్టణం లో ఆదివారం రోజున ఉదయశ్రీ పాఠశాల 2009-2010 సంవత్సరంలో పదవ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు 15 సం,, రాలు పూర్తయిన శుభ సందర్భంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు తమ చదువుకున్న రోజుల్లో తమ స్కూల్ లో చదువుకున్న ఆనాటి తీపి జ్ఞాపకాలను నెమరు వేసుకుని స్నేహితులు అందరూ ఆనందం గా గడపడం జరిగింది. ఆ రోజుల్లో విద్యా బుద్ధులు నేర్పిన అధ్యాపకులను వారు నేర్పిన, గద్దించిన మాటలను జ్ఞాపకం చేసుకున్నారు. అనంతరం అధ్యాపకులను శాలువాలతో సన్మానించారు. అనంతరం పూర్వ విద్యార్థులు డాన్సులు సినీ జానపద గీతాలతో పాటలు పాడారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ నిమ్మని జగదీశ్వర్ రావు 15 డివిజన్ మాజీ కౌన్సిలర్ ఓర్సు అంజలి అధ్యాపకులు రమేష్, మసూద్, కృపాకర్ రెడ్డి సతీష్ సాంబరెడ్డి పూర్వ విద్యార్థులు సాయిరాజ్ మనోజ్, రాకేష్, నాగు, సాయి పటేల్, వాజీద్, ప్రకాష్, రాజకుమార్, లక్ష్మణ్ ప్రశాంత్, రంజిత్ మిత్రులు పాల్గొన్నారు.

## శ్రీ పాండురంగ విఠలేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా సుదర్శన హెూమం

పాల్గొన్న ఎమ్మెల్యే శ్రీ గణేష్



**కంటోన్మెంట్ తెలంగాణ సేన న్యూస్ , ఏప్రిల్ 20 :** రెజిమెంటల్ బజార్ లోని శ్రీ పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయం నూతన ధర్మకర్తల మండలి ఏర్పడిన తరువాత నిర్వహించిన సుదర్శన హెూమంలో ధర్మకర్తల ఆహ్వానం మేరకు ఆదివారం ఎమ్మెల్యే శ్రీగణేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కు ఆలయ ధర్మకర్తల మండలి స్వాగతం పలికి ఆయనను ఘనంగా సన్మానించా రు. స్వామి వారి ఆశీస్సులు ప్రజలందరి పై ఉండాలని , అందరికి సుఖ,సంతోషాలు, ఆయరారో గ్యాలు కలగాలని స్వామి వారిని వేడుకున్నట్టు ఎమ్మెల్యే తెలిపారు.ఈ కార్యక్రమంలో శ్రీ పాండురంగ విఠలేశ్వర వేంకటాద్రి స్వామి దేవాలయం కమిటి ఛైర్మన్ అల్లాడి గౌరీ శంకర్ , కమిటీ సభ్యులు నంది కంటి రవి, కీర్తి వీరేష్, కే శ్రీనివాస్, శ్రీమతి పరమేశ్వరి, రాజగోపాలా చార్యుల తో పాటు ఈవో సత్యనా రాయణ ,స్థానిక కాంగ్రెస్ నాయ కులు, భక్తులు పాల్గొన్నారు.

# ఉచిత వైద్య శిబిరం



**సికింద్రాబాద్,తెలంగాణ సేన న్యూస్ :** సికింద్రాబాద్ నామాల గుండు అసెంబ్లీ కౌన్సిడెన్స్ మున్నూరు కాపు సంగం అధ్యక్షులు లింగిశెట్టి హనుమంతురావు ఆధ్వర్యంలో అనంత హాస్పిటల్ సహకారంతో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు ఈ సందర్భంగా డాక్టర్ కిషోర్ కురుమూరి మాట్లాడుతూ ఈ ఉచిత శిబిరాన్ని ప్రతి ఒక్కరూ ఉపయోగిం చుకోవాలి అన్నారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గంప చంద్రమోహన్, ట్రెజర్ చేర్యాల శ్రీనివాస్ వాయిస్ ప్రెసిడెంట్ మాడ ప్రమోద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర మున్నూరుకాపు మహాసభ ఎగ్జిక్యూటివ్ మెంబర్ బిల్లా కంటి రవికాంత్ రావు కత్తుకూరి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మిక హక్కుల పోరాట సంఘం సమావేశం



**హైదరాబాద్, తెలంగాణ సేన న్యూస్ :** కార్మిక హక్కుల పోరాట సంఘం ఆధ్వర్యంలో హైదరాబాద్ లో సమావేశం జరిగింది. ఈ సమావేశం లో అడాక్ కమిటీ వేయ్యడం జరిగింది. అధ్యక్షుడు ఏస్ ప్రభాకర్ ను, ప్రధాన కార్యదర్శిగా కె చెంద్రశేఖర్ ప్రసాద్ ఎన్నికయ్యారు.ఏడు గురు సభ్యుల థో కమిటీని ఎన్నుకున్నారు.ఉప్పల్లో తెలంగాణ భవన నిర్మాణ చైతన్య కార్మిక యూనియన్ , ఉప్పల్ ప్రాంతం భవన నిర్మాణ కార్మికులతో సమావేశంజరిగినది.కమిటీ ఏర్పాటు చెయ్యడం జరిగినది. ఈ సమావేశంలో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ముక్యఅతిధులుగా హాజరయ్యారు.

## యువత ఆన్ లైన్ బెట్టింగ్ డ్రగ్స్ బారిన పడకుండా క్రికెట్ లీగ్ మ్యాచ్‌లు

ఎండి ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్, చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు భానుచందర్ రెడ్డి




**భువనగిరి ప్రతినిధి ,తెలంగాణ సేన న్యూస్ ,ఏప్రిల్ 20 :** యువత డ్రగ్స్ ఆన్ లైన్ బెట్టింగ్ లకు పాల్పడుతూ విలువైన ప్రాణాలు కోల్పోతున్నారని ,చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని ఎం పి ఎల్ 2025 క్రికెట్ లీగ్ మ్యాచ్ ప్రారంభించినట్లు, ఎండి ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్,చామల ఫౌండేషన్ వ్యవస్థాపకులు చామల భానుచందర్ రెడ్డి తెలిపారు.ఆదివారం జిల్లాలోని మోటకొండూరు మండల కేంద్రంలో క్రికెట్ క్రీడలను ప్రముఖ న్యాయవాది రాజేందర్ రెడ్డి ప్రారంభించారు. ఆర్కిటిక్ ఓవర్సీస్ ఎడ్యుకేషన్ , చామల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రీమియమ్ లిగ్ 2025 క్రికెట్ లీగ్ మ్యాచ్ ల ను ప్రముఖ న్యాయవాది సామా రాజేందర్ రెడ్డి, చామల భానుచందర్ రెడ్డి, చామల ఉదయ్ చందర్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు భానుచందర్ రెడ్డి మాట్లాడుతూ, యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలనే ఉద్దేశ్యంతో , శారీరకంగా మానసికంగా దృఢత్వం కోసం ఈ క్రీడలు ఉపయోగపడతాయని అన్నారు. ఏప్రిల్ 20 నుంచి 27 వరకు క్రీడలు నిర్వహించినట్లు తెలిపారు. 22 టీములు ఈ ప్రీమియం లీగ్ పాల్గొంటున్నాయని వివరించారు.స్నేహపూరితమైన వాతావరణంలో ఆటలు ఆడుకోవాలని సూచించారు. గెలుపు ఓటమిలు సహజమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో చామల సురేష్ రెడ్డి,కర్రె ప్రవీణ్, గోగికార్ సంపత్, బచ్చ ప్రదీప్,షీలా మహేష్, బీమార్జున్, బాల్దా మనోజ్, బొజ్జ అవినాశ్, క్రీడాకారుల తదితరులు పాల్గొన్నారు.

## కోర్టు భవనాల నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలం

బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సూదగాని శ్రీహరి గౌడ్ అభ్యర్థన కు

హామీ ఇచ్చిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 20 :** కోర్టు భవనాల నిర్మాణానికి ఐదు ఎకరాల స్థలాన్ని కేటాయించనున్నట్లు ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీ ఇచ్చారు. యాదగిరిగుట్ట బార్ అసోసియేషన్ అధ్యక్షునిగా ఎన్నికైన శ్రీహరి గౌడ్ ఆదివారం ఎమ్మెల్యే బీర్లను మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించారు. అనంతరం కోర్టు భవనం నిర్మాణాని కై 5 ఎకరాల ప్రభుత్వ భూమిని కేటాయించాలని ఎమ్మెల్యే ను కోరగా, సానుకూలంగా స్పందించి కలెక్టర్ తో మాట్లాడి యాదగిరిగుట్ట లో ప్రభుత్వ భూమి ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు యాదగిరిగుట్ట మాజీ అధ్యక్షులు గుడ్ల స్వామి, ఉపాధ్యక్షుడు పెంట రమేష్ , జనరల్ సెక్రెటరీ ఐరెని కృష్ణ , ఎగ్జిక్యూటివ్ కమిటీ మెంబర్లు శారాశి సంతోష , బొందుగుల నవిత, కనకరాజు తదితరులు. పాల్గొన్నారు.

# అకాల వర్షం అందరికీ నష్టం



**భువనగిరి ప్రతినిధి, తెలంగాణ సేన న్యూస్, ఏప్రిల్ 20 :** అకాల వర్షంతో అందరికీ నష్టం ఏర్పడింది. జిల్లాలో ఆదివారం సాయంత్రం ఈదురు గాలులతో భారీవర్షం పడింది.ఆరుగాలం శ్రమించి ఎన్నో కష్ట నష్టాల కోర్చి పండించిన పంటలు చేతికొచ్చే సమయంలో అకాల వర్షం, ఈదురు గాలి తో నేల రాలిన వరి పంటలు, రైతులకు కన్నీరే మిగిలిస్తుంది అంటున్నారు. మరోవైపు పండ్లు తోటలు ,కాయ కూరలు పూత ఖాతా రాలిపోవడం తో రైతులు అల్లాడిపోతున్నారు . ముఖ్యంగా రహదారులపై పెద్ద ఎత్తున వృక్షాలు కూలిన చెట్లతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది.భువనగిరి నల్లగొండ ప్రధాన రహదారి లో టేకుల సోమవారం సమీపంలో చెట్లు విరిగి రహదారిపై పడటంతో రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. నష్టపోయిన రైతులు తమల్ని ఆదుకోవాలని ప్రభుత్వానికి మొర పెట్టుకుంటున్నారు.

## డ్రైనేజీ సమస్య పరిష్కరించాలి - జాకిర్ షరీఫ్



**తెలంగాణ సేన న్యూస్ :** గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ పరిధిలోని 17 వ వార్డులో మహతి ఆడిటోరియం వెనుక గల ప్రధాన వీధిలో మురికి కాలువ నీరు రోడ్డుపైన నిలుస్తున్నాయి దీనికి కారణం ఓపెన్ డ్రైనేజీ లేకపోవడం ఈ మురికి నీరు రోడ్డుపై నిలవడం వలన కాలనీవాసులకు దుర్వాసన వస్తుంది మరియు దోమల బెడద విపరీతంగా ఉంది ఇక్కడి ప్రజలు రోగాల బారిన పడుతున్నారు అని కాలనీవాసుల సూచనల మేరకు కాలనీలో పర్యటించి వార్డు కాంగ్రెస్ ఇంచార్జి జాకీర్ షరీఫ్ తన సొంత డబ్బులతో మురికి కాలువలను శుభ్రం చేయించి, కాలనీవాసుల సమస్యలను పరిష్కరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కాలనీ కాంగ్రెస్ ఇంచార్జి, డిసిసి మైనారిటీ వైస్ చైర్మన్ జాకీర్ షరీఫ్ ను అభినందించారు, ఈ సమస్య గురించి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ కార్యాలయంలో లిఖితపూర్వకంగా గత సంవత్సరం నుండి ఫిర్యాదు చేయడం జరిగింది కానీ ఈ సమస్యపై ఎలాంటి చర్య తీసుకోలేదు కావున ఇప్పటికైనా ఈ సమస్య పరిష్కరించాలని అధికారులకు విజ్ఞప్తి చేశారు.

## ఆధ్వర్యంలో నిర్వహించే సివిల్ సప్లై హమాలి కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయండి




**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** నేడు సివిల్ సప్లై గోదాం ప్రాంగణం యందు సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమావేశం ఏర్పాటు చేసుకోవడం జరిగింది 11-5-2025 రోజున వరంగల్ ఎనమామల మార్కెట్ గోదాములో నిర్వహించు తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై హమాలి యూనియన్ అనుబంధ సంఘం వరంగల్ జిల్లా 2వ,"మహాసభ"లను జయప్రదం చేయాలని తెలంగాణ స్టేట్ సివిల్ సప్లై రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వరుడు అన్నారు. తదుపరి రాష్ట్ర అధ్యక్షులు సమావేశంలో మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీలను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని. ప్రమాదవశాత్తు సివిల్ సప్లై అమాలి కార్మికులు చనిపోతే 10 లక్షల ఎక్స్రేషియా చెల్లించాలని. ఈఎస్ఐ అమలు చేసి హెల్త్ కార్డులు ఇవ్వాలని. సహజ మరణం చెందుతే 30 వేల రూపాయలు ఇవ్వాలని కార్మికుల సాధించుకున్న హక్కుల పైన కేంద్ర ప్రభుత్వం పిత్తనమేందన్నారు . కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లకు వ్యతిరేకంగా పోరాటాల నిర్వహించాలన్నారు. సివిల్ సప్లై కార్మికుల జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు.కార్యక్రమంలో పాల్గొన్నవారు మహేందర్ రవి కిషోర్ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ రజతోత్సవ సభ ను విజయవంతం చేయండి

మాజీ ఎమ్మెల్యే పెద్ది



**నర్సంపేట డివిజన్ తెలంగాణ సేన :** మున్సిపాలిటీ 17 మరియు 18వ వార్డుల సన్నాహక సమావేశాన్ని ఏర్పాటు చేసిన పట్టణ పార్టీ అధ్యక్షులు నాగెల్లి వెంకటనారాయణ గౌడ్ జిల్లా నాయకులు నల్లమనోహర్ రెడ్డి ఈ సందర్భంగా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి100 రోజుల్లో 6 గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి నేటికి కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పడి 500 పూర్తి ఆయునపట్టికి కుడా ఒక్క హామీని నెరవేర్చలేదు.ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ కు రాబోయే రోజుల్లో ప్రజలు బుద్ధి చెబుతారు.అన్ని వర్గాల ప్రజలను రైతులను, మహిళలను, యువకులను, ఉద్యోగస్తులను మోసం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వానికి రాబోయే రోజుల్లో భవిష్యత్ లేకుండా చేయాలని ఈ సంధర్భంగా కోరారు.బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కార్యక్రమాలు నేటికీ నియోజకవర్గంలో మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి తెచ్చిన నిధుల తోనే అభివృద్ధి పనులు జరుగుతున్నవి, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినప్పటి నుండి ఇప్పటికీ వరకు నిధులు తీసుకురాకపోవడం దురదృష్టకరం ఈ నెల 27 న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభకు 17 మరియు 18 వార్డులలో నుండి అధిక సంఖ్యలో ప్రజలు బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు అధిక తరలి వచ్చి సభను విజయ వంతం చేయాల్సిందిగా పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు బండి ప్రవీణ్, వాసం సాంబయ్య, శివరాత్రి స్వామీ, బీసీ సెల్ అధ్యక్షులు పుల్లూరి స్వామి,17 వ వార్డు అధ్యక్షులు రచ్చ రఘు, 18 వ వార్డు అధ్యక్షులు రాయరాకుల సారంగపాణి, సీనియర్ నాయకులు అప్పాల సుదర్శన్, తోటకూరి సదానందం, 17 వ వార్డు మరియు 18 వ వార్డు పార్టీ నాయకులు సకినాల రవి, నాతి రమేష్, పుల్లూరి రాంబాబు, కొమరయ్య నాతి సదానందం, వేల్పుల శ్రీనివాస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# వైభవంగా అంకాలమ్మ జాతర

భక్తిశ్రద్ధలతో మొక్కులు చెల్లించుకున్న భక్తులు



**తెలంగాణ సేన :** పులివెందుల నియోజకవర్గం లో ఎంతో ప్రతిష్ట కలిగిన అంకాలమ్మ గూడూరులో ఆదివారం అంకాలమ్మ తల్లి జాతర వైభవంగా కొనసాగగా భక్తిశ్రద్ధలతో భక్తులు తమ మొక్కులు చెల్లించుకున్నారు. వాటిలో భాగంగా నాగయ్య పల్లె నుండి కుంకుమ బండి ప్రదర్శన శోభాయ మానంగా కనుల కనువిందు కలిగించగా, ఉదయస్తమాన అమ్మవారికి అభిషేకాల అనంతరం ప్రత్యేక అలంకారంలో దర్శనమిచ్చారు. జాతర సందర్భంగా అమ్మవారికి ప్రతి ఇంటి నుండి చీరలు తీసుకువచ్చి ముస్తాబు చేయడం ఆనవాయితీ కాగా కుంకుమ బండిని ఎంతో భక్తి శ్రద్ధలతో మంగళ వాయిద్యాలతో చెక్కభజన కోలాటాలతో సాయంకాలం వరకు ఈ ప్రదర్శనలు నిర్వహి ంచారు. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు పెద్ద సంఖ్యలో భక్తులు తదితరులు పాల్గొన్నారు.



## హైదరాబాద్‌లో నెలకు రూ. 2.8 కోట్ల అద్దె..
## రూ. 16.8 కోట్ల అడ్వాన్స్.. ఫేస్‌బుక్ అదిరిపోయే డీల్..!

దేశంలో రియల్ ఎస్టేట్ రంగం.. కొవిడ్ తర్వాత గతేడాది నుంచే భారీగా పుంజుకుంది. ఎక్కడ చూసినా భూములు, ఫ్లాట్లు, ఆఫీసుల ధరలు పెరిగినా డీల్స్ కూడా జరుగుతూనే ఉన్నాయి. ఇదే క్రమంలో హైదరాబాద్ కూడా టాప్ సిటీస్‌కు పోటీనిస్తుంది. ఇప్పుడు ఇక్కడ ఫేస్‌బుక్.. తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ డీల్‌ను పునరుద్ధరించుకుంది. నెలకు రూ. 2.8 కోట్లు చెల్లించేలా ఒప్పందం జరిగింది. ప్రముఖ సోషల్ నెట్‌వర్కింగ్ దిగ్గజం ఫేస్‌బుక్ (ఇప్పుడు మాతృసంస్థ మెటా) కీలక ప్రకటన చేసింది. హైదరాబాద్ హైటెక్ సిటీ ప్రాంతంలో ఆఫీస్ స్పేస్ ఉండగా.. గడువు ముగుస్తున్న నేపథ్యంలో మరో ఐదేళ్లు పొడిగించుకుంది. మొత్తం ఇక్కడ ఒక కమర్షియల్ టవర్‌లో.. 3,67,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో ఫేస్‌బుక్ కార్యాలయం ఉంది. దీని కోసం కొత్తగా రెండు లీజింగ్ ఒప్పందాలు జరిగాయి. ఇందులో భాగంగా.. ఫేస్‌బుక్ ఇప్పుడు నెలకు రూ. 2.8 కోట్ల అద్దె చెల్లించేలా అగ్రిమెంట్ జరిగింది. ఇది మొత్తం ఐదేళ్ల కాలానికి గానూ రూ. 170 కోట్లుగా ఉండనుంది. 2026 జనవరి నుంచి ప్రతి ఏటా అద్దె 15 శాతం పెరుగుతుందని ఒప్పందంలో ఉంది.ఈ డీల్ పునరుద్ధరణలో భాగంగా.. ఫేస్‌బుక్ దాదాపు 6 నెలల అద్దెకు సమానమైన రూ. 16.8 కోట్లు సెక్యూరిటీ డిపాజిట్ (అడ్వాన్స్) కింద చెల్లించింది. %=ఫ్గీ%, రియాల్టీ డెవలపర్ మై హోం గ్రూప్ జాయింట్ వెంచర్ అయిన స్కై వ్యూ కమర్షియల్ కాంప్లెక్స్‌లో ఈ ఫేస్‌బుక్ కార్యాలయ స్థలం ఉంది.రెండు వేర్వేరు డీల్స్‌లో భాగంగా ఒకటి ఏప్రిల్‌లోనే ముగిసిపోయింది. మరొకటి ఈ నెల ప్రారంభంలో ఖరారైంది. ఈ మేరకు సదరు డాక్యుమెంట్స్‌ను.. ప్రముఖ రియాల్టీ డేటా అనలిటిక్స్ సంస్థ ప్రాప్‌స్టాక్ చూయించింది. పెద్ద పెద్ద కంపెనీలు హైదరాబాద్‌లో ఆఫీసుల్ని తెరుస్తున్న వేళ.. ఫేస్‌బుక్ తన ఆఫీస్ స్పేస్ లీజింగ్ గడువును పొడిగించుకోవడం విశేషం. రియల్ ఎస్టేట్ మార్కెట్‌కు కూడా హైదరాబాద్ నగరంలో ఫుల్ డిమాండ్ ఉంది. ప్రముఖ అంతర్జాతీయ కంపెనీలు కూడా ఇటీవల ఇక్కడ తమ శాఖల్ని ఓపెన్ చేస్తున్నాయని చెప్పొచ్చు.హైదరాబాద్ ఇటీవలి కాలంలో ఐటీ హబ్‌గా బెంగళూరుకు గట్టి పోటీనిస్తుంది. ఇక్కడ హైటెక్ సిటీ, గచ్చిబౌలి వంటి ప్రాంతాలు ఐటీ, ఆర్థిక సేవలకు నెలవు. ఆఫీస్ స్పేస్ కూడా.. సాధారణంగా హైటెక్ సిటీలో సగటున అద్దెలు 2023లో నెలకు రూ. 27,500 గా ఉండగా.. 2019లో ఇది రూ. 23 వేలుగా ఉండేది. ఇలా క్రమంగా పెరుగుకుంటూ వస్తుందన్నమాట. అనరాక్ డేటా ప్రకారం.. కొండాపూర్‌లో 2019-23 మధ్యలో అద్దెలు 19 శాతం పెరిగాయి. గచ్చిబౌలిలో 20 శాతం పెరిగాయి. ఇక ఈ ఏడాది ఆగస్టులోనే ప్రముఖ టెక్ దిగ్గజం గూగుల్ కూడా హైదరాబాద్‌లోని తన ఆఫీస్ స్పేస్ డీల్ పునరుద్ధరణ చేసుకున్న సంగతి తెలిసిందే. ఇక్కడ నెలకు రూ. 2 కోట్ల రెంట్ చెల్లించేలా డీల్ కుదిరింది

### నిండా ముంచిన మ్యూచువల్ ఫండ్స్ ఇవే..
## ఏకంగా 20 శాతం మేర నష్టాలు!




హైరిటర్న్స్ పొందవచ్చనే రిస్క్ తీసుకుని చాలా మంది మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడులు పెడుతుంటారు. అయితే, ఈ 2024 ఏడాది ఓసారి పరిశీలిస్తే కొన్ని మ్యూచువల్ ఫండ్ స్కీమ్స్ ఇన్వెస్టర్లను నిండా ముంచేశాయి. ఈ ఏడాది ఏకంగా 20 శాతానికిపైగా నష్టాలను మిగిల్చాయి. మరి ఆ స్కీమ్స్ గురించి ఇప్పుడే మనం తెలుసుకుందాం .ఇటీవలి కాలంలో చాలా రకాల మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ హైటర్న్స్ అందించాయి. దీంతో ప్రతి నెల వేల కోట్ల రూపాయలు మ్యూచువల్ ఫండ్లలోకి వస్తున్నాయి. అయితే, ప్రతి స్కీమ్ హైరిటర్న్స్ ఇస్తాయని నమ్మితే నష్టపోవాల్సి వస్తుంది. కొన్ని పథకాలు నెగెటివ్ రిటర్న్స్ సైతం అందించాయి. ఈ ఏడాది 2024లో ఇన్వెస్టర్లను కొన్ని ఫండ్స్ నిండా ముంచేశాయి. నష్టాలు మిగిల్చాయి. 2024లో మొత్తం 425 మ్యూచువల్ ఫండ్స్ స్కీమ్స్ అందుబాటులో ఉండగా అందులో 34 స్కీమ్స్ నెగిటివ్ రిటర్నులు అందించాయి. సగటున 20 శాతం మేర పెట్టుబడులు నష్టపోవాల్సి వచ్చింది. కొన్ని పాపులర్ ఫండ్స్ గురించి ఇప్పుడు మనం తెలుసుకుందాం.2024లో అత్యధికంగా నష్టపోయిన ఈక్విటీ స్కీమ్‌గా క్వాంట్ పీఎస్యూ ఫండ్ నిలిచింది. సిప్ ద్వారా నెల నెలా పెట్టుబడి పెట్టిన వారికి 20.28 శాతం మేర నష్టాలు వచ్చాయి. జనవరి 1, 2024 నుంచి ఈ స్కీమ్ లో నెలకు రూ.10 వేలతో ఎస్ఐపీ ప్రారంభిస్తే ఇప్పుడు ఆ విలువ రూ. 90,763 మాత్రమే. ఆ తర్వాత క్వాంట్ ఈఎల్ఎస్ ట్యాక్స్ సేవర్ ఫండ్ 11.88 శాతం నష్టపోయింది. ఈ ఫండ్‌లో రూ. 10 వేల పెట్టుబడి రూ. 1,12,469గా ఉంటుంది. ఆ తర్వాత ఆదిత్య బిర్లా ఎస్ఎల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 11.13 శాతం మేర నష్టపోయింది. జనవరి 1, 2024 నుంచి నెలకు రూ. 10 వేల జమ చేస్తూ వచ్చినట్లయితే ఆ విలువ ఇప్పుడు రూ. 1,12,955 మాత్రంగానే ఉండేది.

క్వాంట్ కన్సంప్షన్ ఫండ్ 2024లో ఇప్పటి వరకు 9.66 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ క్వాంటమెంటల్ ఫండ్ 9.61 శాతం మేర నెగెటివ్ రిటర్న్స్ ఇచ్చింది.

క్వాంట్ ఫ్లెక్సి క్యాప్ ఫండ్ 8.36 శాతం మేర నష్టపోయింది.

క్వాంట్ బీఎఫ్ఎస్ఐ ఫండ్ 7.72 శాతం మేర నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ యాక్టివ్ ఫండ్ ఈ ఏడాదిలో 7.43 శాతం నష్టపోయింది.

క్వాంట్ ఫోకస్డ్ ఫండ్ 6.39 శాతం మేర తగ్గింది.

క్వాంట్ మిడ్ క్యాప్ ఫండ్ 5.44 శాతం పడిపోయింది.

క్వాంట్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్ 4.54 శాతం మేర తగ్గింది.

యూటీఐ ట్రాన్స్ పోర్టేషన్ లాజిస్టిక్స్ ఫండ్ 4.05 శాతం నష్టపోయింది.

క్వాంట్ లార్జ్ క్యాప్ ఫండ్ 3.74 శాతం నష్టాలు మిగిల్చింది.

క్వాంట్ మొమెంటం ఫండ్ 3.35 శాతం నష్టపోయింది.

ఎస్బీఐ ఈక్విటీ మినిమం వేరియన్స్ ఫండ్ 3.06 శాతం నష్టాలు ఇచ్చింది.

హెచ్డీఎఫ్సీ ఎంఎన్ఎసీ ఫండ్ 1.51 శాతం మేర పడిపోయింది.

టౌరస్ మిడ్ క్యాప్ ఫండ్ 1.45 శాతం నష్టాలు ఇచ్చింది.

ఐసీఐసీఐ ప్రుడెన్షియల్ పీఎస్యూ ఈక్విటీ ఫండ్ 0.86 శాతం మేర పడిపోయింది.

ఎస్బీఐ పీఎస్యూ ఫండ్ 0.67 శాతం తగ్గింది

క్వాంట్ బిజినెస్ సైకిల్ ఫండ్ 0.66 శాతం నష్టాలు ఇచ్చింది.

## ఆ ఎస్‌బీఐ స్కీమ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు బంద్..




మ్యూచువల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కి చెందిన ఆ స్కీమ్‌లో కొత్తగా చేరేందుకు అవకాశం లేదు. ఇంటర్నేషనల్ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేసినట్లు ఎస్‌బీఐ ప్రకటించింది. అందుకు గల కారణాలను వెల్లడించింది. ఆ వివరాలు తెలుసుకుందాం.ఇటీవలి కాలంలో ఈక్విటీల్లో పెట్టుబడులు పెడుతున్న వారి సంఖ్య గణనీయంగా పెరుగుతోంది. ప్రతి నెలా కోట్లాది రూపాయలు మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో ఇన్వెస్ట్ చేస్తున్నారు. ఈక్విటీల్లోనూ కొన్ని స్కీమ్స్‌కు మంచి ఆదరణ ఉంటుంది. వాటిల్లో ఇన్వెస్ట్ చేసేందుకు ఎక్కువగా మొగ్గు చూపుతుంటారు. అలాంటి వాటిల్లో ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్‌కు సంబంధించిన పలు స్కీమ్స్ ఉన్నాయని చెప్పవచ్చు. ఎస్‌బీఐ మ్యూచువల్ ఫండ్స్ నుంచి ఇంటర్నేషనల్ ఫండ్స్‌లో పెట్టుబడి పెట్టాలనుకునే వారికి అలర్ట్. తమ ఏఎంసీ నుంచి వచ్చిన ఇంటర్నేషనల్ ఫండ్స్‌లోని ఓ ఫండ్ కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేస్తున్నట్లు ఎస్‌బీఐ ప్రకటించింది.అంటే ఇకపై ఆ ఫండ్‌లో కొత్తగా ఇన్వెస్ట్ చేసేందుకు ఉండదు. ఇప్పటికే సబ్‌స్క్రైబ్ చేసుకున్న వారికి మాత్రమే ఫండ్ నిర్వహణ ఉంటుంది. అదే ఎస్‌బీఐ ఇంటర్నేషనల్ యాక్సెస్ యూఎస్ ఈక్విటీ ఫండ్ ఆఫ్ ఫండ్. ఈ ఫండ్‌లో కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆగిపోయాయి. అందుకు ప్రధాన కారణం ఉంది. ఇప్పటికే ఈ పథకంలో పరిమితి మేర పెట్టుబడులు వచ్చేశాయి. రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విధించిన ఓవర్సీస్ ఇన్వెస్ట్‌మెంట్ లిమిట్ దాటకూడదనే ఉద్దేశంతోనే కొత్త సబ్‌స్క్రిప్షన్లు ఆపేసినట్లు ఎస్‌బీఐ తెలిపింది.ఈ మేరకు తమ యూనిట్ హోల్డర్లకు నోటీసు ద్వారా ఈ విషయాన్ని తెలియజేసినట్లు ఎస్‌బీఐ ఫండ్ హౌస్ తెలిపింది. డిసెంబర్ 27, 2024 నుంచే కొత్త నిబంధనలు అమలులోకి వస్తాయని తెలిపింది. లంప్‌సమ్ పెట్టుబడుల ద్వారా సబ్‌స్క్రిప్షన్లు (అదనపు కొనుగోళ్లు, స్విచ్ ఇన్స్ సహా), ఐడీసీడబ్ల్యూ బదిలీ కోసం సిప్, ఎస్‌టీపీ ద్వారా కొత్త సబ్‌స్క్రిప్షన్లు నిలిపివేయబడతాయని నోటీసులో పేర్కొంది. డిసెంబర్ 26వ తేదీ కట్ ఆఫ్ టైమ్ తర్వాతనే ఈ ఆంక్షలు అమలులోకి వచ్చేస్తాయని గుర్తు చేసింది. %హాఞా, ఞా, ×ణజఔ% బదిలీ వంటి ప్రస్తుత సిస్టమాటిక్ రిజిస్ట్రేషన్లు తదుపరి నోటీసు వచ్చే వరకు పథకం కింద కొనసాగుతాయని పేర్కొంది. అలాగే స్కీమ్ పరిధిలో జరిగే బదిలీలు కొత్త రూల్స్ వర్తించవని తెలిపింది. అలాగే ఇతర షరతులు, నిబంధనలు ఏమీ మారవని స్పష్టం చేసింది.

## పొరపాటున రాంగ్ నంబర్‌కు యూపీఐ పేమెంట్ చేశారా? నో టెన్షన్.. 48 గంటల్లోనే ఇలా!




ప్రస్తుత డిజిటల్ యుగంలో క్యాష్ ట్రాన్సాక్షన్స్ ఎక్కువగా ఆన్‌లైన్‌లోనే జరుగుతున్నాయి. ఇందులో యూపీఐ ఒక విప్లవం సృష్టించిందని చెప్పొచ్చు. అయితే పేమెంట్స్ చేసే సమయంలో మనం పొరపాటున ఎప్పుడైనా రాంగ్ నంబర్‌కు డబ్బులు పంపించే ప్రమాదం ఉండొచ్చు. ఎప్పుడైనా గతంలో అయినా చేసుండొచ్చు. ఇలాంటప్పుడు ఈ డబ్బుల్ని తిరిగి పొందేందుకు కూడా వెసులుబాట్లు ఉన్నాయి. అవేంటో చూద్దాం.మనకు ఈ యుగంలో లావాదేవీలు అంటే వెంటనే గుర్తొచ్చేది యూపీఐ పేమెంట్ సదుపాయం. డిజిటల్ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి ఇదొక విప్లవం తీసుకొచ్చిందని చెప్పొచ్చు. ఇప్పుడంతా యూపీఐ ట్రాన్సాక్షన్స్‌దే హవా. యూపీఐ ట్రాన్సాక్షన్స్.. ఎక్కువగా గూగుల్ పే, ఫోన్ పే, అమెజాన్ పే, పేటీఎం, %దీఎ×వీ% వంటి యాప్స్ వేదికగా జరుగుతున్నాయి. ఇక్కడ యూపీఐ ఐడీ, మొబైల్ నంబర్, క్యూఆర్ కోడ్ స్కాన్.. ఇలా దేనితో అయినా పేమెంట్స్ చేసే సదుపాయం ఉండటంతో ఎక్కువ మంది దీనిపైపు మొగ్గు చూపుతున్నారని చెప్పొచ్చు. ఈ క్రమంలోనే కొన్ని సార్లు పొరపాటున రాంగ్ నంబర్ ఎంటర్ చేసే ప్రమాదం ఉంది. అలా వేరే నంబర్‌కు డబ్బులు పంపుతుంటాం. మళ్లీ ఆ డబ్బును ఎలా రాబట్టాలో తెలియక తికమకపడిపోతుంటాం. అయితే ఆ డబ్బు తిరిగి పొందేందుకు కొన్ని మార్గాలుంటాయి.ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించి.. పూర్తి వివరాల్ని భద్రపరుచుకోవాలి. యూపీఐ ఐడీ, లావాదేవీ ఐడీ, ట్రాన్సాక్షన్ చేసిన తేదీ, అమౌంట్ వివరాల్ని జాగ్రత్త పర్చుకోవాలి. ఇంకా యాప్ నుంచి డబ్బు పంపించిన డీటెయిల్స్ స్క్రీన్ షాట్ తీసుకోవడం మంచిది.మీరు ఏ యాప్ నుంచి పేమెంట్ చేశారో.. దాని కస్టమర్ కేర్‌ను సంప్రదించి వెంటనే విషయం తెలియజేయండి. ఏ యాప్ అయినా.. వినియోగదారుల సమస్యల్ని పరిష్కరించేందుకు ప్రత్యేక వ్యవస్థ నిర్వహిస్తుంది. వారికి సాక్ష్యాలు చూపిస్తే.. రీఫండ్ ప్రాసెస్ గురించి మీకు సమాచారం ఇస్తారు.అప్పుడు యూపీఐ యాప్ కస్టమర్ సర్వీస్ నుంచి మీకు సరైన సాయం అందకుంటే.. పోర్టల్‌లో నేరుగా కంప్లైంట్ చేయొచ్చు. అధికారిక వెబ్‌సైట్లోకి వెళ్లి.. ఎడమవైపు కనిపించే యూపీఐ సెక్షన్లో డిస్ప్యూట్ రిడ్రెసల్ మెకానిజం ఆప్షన్ ఎంచుకోవాలి. తర్వాత కనిపించే.. కంప్లైంట్ సెక్షన్లో మీ ట్రాన్సాక్షన్స్‌కు సంబంధించిన వివరాలు ఎంటర్ చేయగానే ఫిర్యాదును స్వీకరిస్తుంది. అప్పుడు మీ డబ్బు తిరిగి రప్పించేందుకు వీళ్లు సాయం చేస్తారు.ట్రాన్సాక్షన్‌కు సంబంధించిన విషయాన్ని మీ బ్యాంకులో తెలియజేసి సాయం కోరవచ్చు. బ్యాంకు అడిగే అన్ని డీటెయిల్స్, డాక్యుమెంట్స్ అందించగానే రీఫండ్ కోసం ఛార్జ్ బ్యాక్ ప్రక్రియ మొదలుపెడతారు.

### మీ మెయిల్‌కే కొత్త 'పాన్ కార్డ్'..
## డౌన్‌లోడ్ చేసుకుంటున్నారా? ఒక్కక్షణం ఇది చదవండి!




కేంద్ర ప్రభుత్వం ఇటీవలే పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. ఇందులో భాగంగా క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు జారీ చేస్తోంది. ఈ క్రమంలో మెయిల్‌కో ఇ-పాన్ కార్డులు డౌన్‌లోడ్ చేసుకోండి అంటూ లింకులు వస్తున్నాయి. మరి మీకూ వచ్చిందా? ఆ లింకుల ద్వారా పాన్ కార్డు డౌన్‌లోడ్ చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారా? అయితే, ఈ కథనం చదివి ఆ తర్వాత నిర్ణయం తీసుకోండి. కేంద్ర ప్రభుత్వం ట్యాక్స్ పేయర్లకు సేవలను మరింత సులక్షతరం చేసేందుకు పాన్ 2.0 ప్రాజెక్ట్ ప్రకటించింది. క్యూఆర్ కోడ్ ఉండే పాన్ కార్డులను జారీ చేస్తోంది. భౌతిక కార్డులతో పాటు డిజిటల్ రూపంలోనూ పాన్ కార్డును డౌన్‌లోడ్ చేసుకోవచ్చు. ఈ క్రమంలోనే పాత పాన్ కార్డులు రద్దు అవుతాయా? కొత్త వాటి కోసం దరఖాస్తు చేసుకోవాలా? లేదా? పాత కార్డులు ఉన్న వారికి కొత్త కార్డులు నేరుగా ఇస్తారా? అనే ప్రశ్నలు తలెత్తుతున్నాయి. ఈ అయోమయ పరిస్థితులను అదునుగా తీసుకుంటున్న సైబర్ నేరగాళ్లు కొత్త ఎత్తుగడలు వేస్తున్నారు. తాజాగా ఇ- పాన్ కార్డు డౌన్‌లోడ్ పేరిత కొత్త తరహా మోసానికి తెరలేపారు.మీ కొత్త పాన్ కార్డును సులభంగా డౌన్‌లోడ్ చేసుకోండంటూ ఇ-మెయిల్స్ పంపిస్తున్నారు. అందులో ఉన్న లింక్ క్లిక్ చేస్తే నేరుగా డౌన్‌లోడ్ అయిపోతుందని సూచిస్తున్నారు. ఎలాగు కేంద్రం క్యూఆర్ కోడ్ పాన్ కార్డులు అంటుంది కాబట్టి మనకు సైతం ప్రభుత్వమే పంపి ఉంటుందని భావించే అవకాశం ఉంది. దీంతో ఏం ఆలోచించకుండా లింకులు క్లిక్ చేస్తున్నారు. అయితే, ఆ లింకులు క్లిక్ చేస్తే మీ ఖాతా ఖాళీ కావండ ఖాయం. అలాంటి లింకులను క్లిక్ చేయొద్దని, అవన్నీ మోసపూరిత లింకులుగా ప్రెస్ ఇన్ఫర్మేషన్ బ్యూరో ఫ్యాక్ట్ చెక్ విభాగం స్పష్టం చేసింది.ఇన్‌కమ్ ట్యాక్స్ విభాగం పేరుతో ఈ ఇ-మెయిల్స్ వస్తుండడం, అందులో డౌన్‌లోడ్ ప్రాసెస్ స్టెప్ బై స్టెప్ చెప్తామని పేర్కొనడంతో చాలా మంది నమ్మి మోసపోతున్నారు. అలాంటి ఇ-మెయిల్స్ మీకూ వస్తే లింక్స్ క్లిక్ చేయొద్దు. ఆదాయపు పన్ను విభాగం పేరుతో మీ దగ్గరి నుంచి యూజర్ నేమ్స్, పాస్‌వర్డ్స్ దొంగలించి ఖాతా ఖాళీ చేసే అవకాశం ఉంటుంది. పిన్, పాస్‌వర్డ్స్ వంటివి వ్యక్తిగత ఇ-మెయిల్స్ ద్వారా ఇవ్వాలని ఆదాయపు పన్ను విభాగం ఎప్పుడూ కోరదు.ఇలాంటి ఇ-మెయిల్స్ వచ్చినప్పుడు ఎలా జాగ్రత్తపడాలే ఐటీ శాఖ సైతం పలు సూచనలు చేసింది. ఫిషింగ్ ఇ-మెయిల్స్ వస్తే వాటికి స్పందించవద్దని సూచించింది. అందులోని ఉండే లింకులను ఎట్టిపరిస్థితుల్లో క్లిక్ చేయవద్దని కోరింది. పొరపాటున చేసినా మీ వ్యక్తిగత సమాచారం ఎంటర్ చేయొద్దని సూచించింది. ఇ-మెలియ్స్, కాల్స్, ఎస్ఎంఎస్ ఇలా ఏ విషయానికి స్పందించవద్దని, ఆర్థిక, వ్యక్తిగత విషయాల వంటి సమాచారం పంచుకోవద్దని హెచ్చరించంది.




### మధ్య తరగతికి బిగ్ రిలీఫ్..
## రూ.15 లక్షల వరకు పన్ను తగ్గింపు..!

మధ్య తరగతి ప్రజలకు బిగ్ రిలీఫ్ అందించే ఆలోచనలో ఉంది కేంద్రం. ఆదాయపు పన్ను భారాన్ని తగ్గించాలనే చూస్తోంది. రూ.15 లక్షల వరకు ఆదాయం గల వారికి పన్ను రేట్లను తగ్గించాలనే ఆలోచన చేస్తున్నట్లు ఓ నివేదిక తెలిపింది. వినియోగాన్ని పెంచేందుకు ఈ నిర్ణయం తీసుకోవచ్చని పేర్కొంది. ఆ వివరాలు తెలుసుకుందాం.2025, ఫిబ్రవరి 1వ తేదీన ప్రవేశ పెట్టబోయే వార్షిక బడ్జెట్‌లో మధ్య తరగతి ప్రజలకు పన్ను భారం తగ్గించాలనే ఆలోచనలో కేంద్రం ఉన్నట్లు ఓ నివేదిక వెల్లడించింది. పన్ను చెల్లింపుదారులకు ఉపశమనం కల్పిస్తూ మధ్య తరగతి ప్రజలకు ఊరటనిచ్చేలా కీలక నిర్ణయాలు ఉండనున్నాయని పేర్కొంది. ఇందులో భాగంగా రూ.15 లక్షల వరకు వ్యక్తిగత ఆదాయం గల వారికి ఇన్‌కమ్ ట్యాక్స్ భారాన్ని తగ్గించాలని చూస్తున్నట్లు కేంద్రంలోని ఇద్దరు ఉన్నతాధికారులను ఉటంకిస్తూ రాయిటర్స్ ఓ కథనం ప్రచురించింది. అయితే, ప్రస్తుతం ఈ ప్రతిపాదన పరిశీలన దశలోనే ఉన్నట్లు తెలిపింది.రూ. 3 లక్షల నుంచి రూ. 15 లక్షలలోపు ఆదాయం ఉన్న వారికి ప్రస్తుతం 5- 20 శాతం ఇన్‌కమ్ ట్యాక్స్ రేట్లు వర్తిస్తున్నాయి. ఒక వేళ ఈ పన్ను రేట్లను మరింత తగ్గిస్తే లక్షలాది మందికి భారం తగ్గనుంది. అయితే రూ.15 లక్షల వరకు పన్ను రేట్లలో ఎంత తగ్గిస్తారనే విషయంపై స్పష్టత లేదని రాయిటర్స్ పేర్కొంది. యూనియన్ బడ్జెట్ ప్రకటనలోనే ఈ అంశంపై పూర్తి క్లారిటీ రావచ్చని తెలిపింది. ఇక రూ.15 లక్షలు ఆపైన ఆదాయం గల ఉన్నత వర్గాలపై పన్ను 30 శాతంగా ఉంది. అది అలాగే కొనసాగించవచ్చని తెలుస్తోంది.ప్రస్తుత దేశ ఆర్థిక వృద్ధి మందగమనంలో పయనిస్తోంది. నగరాలు, పట్టణాల్లో వినియోగం తగ్గిపోయి ఆందోళన కలిగించే స్థాయికి చేరింది. ఈ నేపథ్యంలో పన్నుల భారాన్ని తగ్గిస్తే ప్రజల చేతుల్లోకి ఎక్కువ డబ్బులు చేరి వినియోగానికి బూస్ట్ ఇచ్చినట్లు అవుతుందని కేంద్ర ప్రభుత్వం భావిస్తున్నట్లు తెలుస్తోంది. పన్ను భారం తగ్గితే మధ్య తరగతి ప్రజల వినియోగం పెరగవచ్చని అంచనా. అయితే పన్ను రేట్ల తగ్గింపు అంశంపై ఆర్థిక శాఖ నుంచి ఎలాంటి అధికారిక ప్రకటనా రాలేదు. కొద్ది రోజుల క్రితం ప్రధాని మోదీతో సమావేశమైన ఆర్థిక వేత్తలు సైతం పన్ను రేట్లు తగ్గించాలని కోరినట్లు సమాచారం. పన్ను మినహాయింపులు సైతం మరింత ఎక్కువగా కల్పించాలని ప్రతిపాదించినట్లు తెలుస్తోంది. దీనిపై కేంద్రం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందో బడ్జెట్ వరకు వేచి చూడాల్సిందే.ప్రస్తుతం మన దేశంలో రెండు పన్ను విధానాలు ఉన్నాయి. పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఖర్చులపై మినహాయింపులు పొందవచ్చు. ఇక 2020లో తెచ్చిన కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్నప్పటికీ ఎలాంటి పెట్టుబడులపై మినహాయింలు కల్పించలేదు. ఈ క్రమంలో కొత్త పన్ను విధానంలోనూ పన్ను మినహాయింపులు ఇవ్వాలని ట్యాక్స్ పేయర్లు కోరుతున్నారు. చాలా కాలంగా ఈ డిమాండ్ వినిపిస్తోంది.

పాత పన్ను విధానంలో పన్ను రేట్లు..

రూ. 2,50,000 వరకు ఆదాయంపై ఎలాంటి పన్ను లేదు. రూ. 2.5- 5 లక్షల వరకు 5 శాతం, రూ. 5- 10 లక్షల వరకు 20 శాతం, రూ. 10 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉంటే 30 శాతం ట్యాక్స్ చెల్లించాల్సి వస్తుంది. అయితే పాత పన్ను విధానంలో వివిధ పెట్టుబడులు, ఇన్సూరెన్స్ వంటివాటిపై మినహాయింపులు క్లెయిమ్ చేసుకోవచ్చు.

కొత్త పన్ను విధానంలో పన్ను రేట్లు

రూ. 3 లక్షల వరకు పన్ను ఉండదు. రూ. 3- 7 లక్షల వరకు 5 శాతం పన్ను పడుతుంది. రూ. 7- 10 లక్షల వరకు 10 శాతం, రూ. 10- 12 లక్షల వరకు 15 శాతం, రూ. 12- 15 లక్షల వరకు 20 శాతం, రూ. 15 లక్షల కంటే ఎక్కువ ఆదాయం ఉన్నట్లయితే 30 శాతం పన్ను కట్టాల్సి ఉంటుంది. కొత్త విధానంలో పన్ను రేట్లు తక్కువగా ఉన్న నేపథ్యంలో మధ్యతరగతి వారు ఈ విధానాన్నే ఎంపిక చేసుకుంటున్నారు. ఈ క్రమంలో ఇందులోనూ ట్యాక్స్ మినహాయింపులు కల్పించాలనే డిమాండ్లు పెరుగుతున్నాయి.

Editor, printed and owned by Bommarboyina Venkanna, Associate Editor K Rajendra Prasad “office: Amber Nagar, Parshigutta, Secundrabad, Cell.no: 099592 36324, 9912824332